# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# నిర్లక్ష్యాన్ని సహించను



- ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమల్లో అప్రమత్తం
- కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి
- తాగునీటి సమస్య తలెత్తకూడదు
- ప్రతి పంటకూ బీమా నమోదు బాధ్యత కలెక్టర్లదే
- నిరంతర మానిటరింగ్‌కు ఎల్ నినో కంట్రోల్ రూమ్
- ఎల్ నినోపై క్షేత్రస్థాయి అంచనాలు... ప్రణాళికలు ఉండాలి
- ఏడాదికి సరిపడా పశుగ్రాసంపై దృష్టి పెట్టండి
- ఆర్ఎస్కేల స్థాయిలో ఇంప్లిమెంటేషన్ కమిటీలు
- ఆగస్టు 3నుంచి ఎల్ నినోపై అవగాహన కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు

2

ఎల్ నినో కష్టకాలంలో రైతులను ఆదుకోవాలని... వారికి సరైన సమాచారాన్ని సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఎల్ నినో ప్రభావం ఏమేరకు ఉంటుంది... దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌వంటి అంశాలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు.



సింహాచలం గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. భారీగా తరలివచ్చిన భక్తులు సింహాద్రి అప్పన్న నామస్మరణతో ముందుకు కదులుతున్నారు. గిరి ప్రదక్షిణ మార్గాలన్నీ కిటకిటలాడుతున్నాయి. అధికారులు, పోలీసుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో గిరి ప్రదక్షిణ కొనసాగుతోంది. 10



సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐటీ శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం సందర్శించింది. ఆర్టీజీఎస్ పనితీరు అద్భుతంగా ఉందని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉందని రాజస్థాన్ ప్రతినిధి బృందం కొనియాడింది. 10

## కుక్కతోక వంకర జగన్‌రెడ్డి తీరు

7

- ధ్వజమెత్తిన డోలా, గొట్టిపాటి

# స్పీడ్.. క్వాలిటీ.. డెలివరీ



- ఈ మూడూ లక్ష్యంగా రాజధాని అమరావతి పనులు
- అనుకున్న సమయానికి పనులు పూర్తికావాలి
- కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

3

రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం మరింత పెరగాలని.... అనుకున్న సమయానికి ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు జరగాలన్నారు. గతంతో పోలిస్తే పనుల్లో వేగం కొంతమేర పెరిగినా... ఇంకా వేగం పెంచాలన్నారు.



## అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా
- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ

4

# మరింత వేగంగా..

- భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తిచేయండి
- ప్రధాని పర్యటన విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

4



విజయనగరం జిల్లా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లలో మరింత వేగం పెరగాలని, త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, ప్రధాని పర్యటన విజయవంతానికి ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఆగష్టు 1న రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై భోగాపురం విమానాశ్రయంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడుతో కలిసి అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

## యువత చేతిలోనే దేశ భవిష్యత్

- విద్యార్థులకు నావంతు ప్రేరణనివ్వడం సంతోషం
- నిరంతర కృషితోనే విజయాలు సాధ్యం
- క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత శిఖరాలు ఖాయం
- విద్యార్థులతో సమావేశంలో నారా భువనేశ్వరి పిలుపు

5





# నిర్లక్ష్యాన్ని సహించను

- ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమల్లో అప్రమత్తం
- కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి
- తాగునీటి సమస్య తలెత్తకూడదు
- ప్రతి పంటకూ బీమా నమోదు బాధ్యత కలెక్టర్లదే
- నిరంతర మానిటరింగ్‌కు ఎల్ నినో కంట్రోల్ రూమ్
- ఎల్ నినోపై క్షేత్రస్థాయి అంచనాలు... ప్రణాళికలు ఉండాలి
- ఏడాదికి సరిపడా పశుగ్రాసంపై దృష్టి పెట్టండి
- ఆర్ఎస్కేల స్థాయిలో ఇంప్లిమెంటేషన్ కమిటీలు
- ఆగస్టు 3నుంచి ఎల్ నినోపై అవగాహన కార్యక్రమాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): ఎల్ నినో కష్టకాలంలో రైతులను ఆదుకోవాలని... వారికి సరైన సమాచారాన్ని సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఎల్ నినో ప్రభావం ఏమేరకు ఉంటుంది... దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌వంటి అంశాలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. జూలైలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో సరాసరి 35 నుంచి 40 శాతంమేర లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న అధికారులు... జూన్-నవంబర్ మధ్య 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 551 మి.మీ మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. అంచనాలకు మించి ఎల్‌నినో ప్రభావం ఉండబోతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం చూపిస్తోందని, ఎక్కువగా పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని అధికారులు చెప్పారు. 2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరిపై ప్రభావం చూపిస్తుందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలోనే వరి పంటకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. వంశధారనుంచి జలాలు అందుబాటులోకి వస్తే వాటిని సద్వినియోగం చేసుకుంటూ పంటలను కాపాడాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించామని అధికారులు సీఎంకు వివరించడంతో... హై రిస్క్ మండలాల్లో బోరు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఆగస్ట్ 3నుంచి అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్టు అధికారులు తెలిపారు. కంది, ఆముదం, మినుము పంటలను ఇప్పటికే కొందరు ప్రత్యామ్నాయ పంటలుగా వేస్తున్నారని చెప్పారు. ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఈనెల 31వరకు నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నామని... అయితే వరి పంటకు ఆగస్ట్ 15 వరకు సమయం ఉందని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 6.3 లక్షల హెక్టార్ల మేర పంటలను బీమాలో నమోదు చేశామని అధికారులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ... వేసిన ప్రతి పంటకు బీమా నమోదు చేయాల్సిందేనని... ఏ పంటకైనా బీమా నమోదు చేయకపోతే... దానికి కలెక్టర్లే బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అలాగే తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పశుగ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. 5 నెలలకు సరిపడా 286.3 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంచామని అధికారులు చెప్పారు. అయితే 5 నెలలకు సరిపడా పశుగ్రాసం సిద్ధం చేసుకుంటే సరిపోదని... ఎల్ నినో ప్రభావం ఏడాది పొడవునా కన్పించే సూచనలు ఉండడంతో ఏడాదికి అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



## ఎల్ నినోపై ప్రతివారం నివేదికలు

ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి. వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు ఎలా మానిటర్ చేశారో... అదేవిధంగా ఎల్ నినో అంశాన్ని మానిటర్ చేయాలి. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి. వచ్చిన డేటాను విశ్లేషించి, ఆ డేటా ఆధారంగా సూచనలివ్వాలి. వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. ఏయే ల్యాండ్ పార్శిళ్లల్లోని పంటలకు ఇబ్బందులో గమనించాలి. అక్కడ బోర్లు ఏమైనా అందుబాటులో ఉన్నాయా? అనే సమాచారంతో రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఉపయోగించుకోవాలి. అలాగే సదురు ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితిని కూడా తెలుసుకోవాలి. ఈ సమాచారానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ఆ ల్యాండ్ పార్శిళ్లకు చెందిన రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా అధికారులు కృషి చేయాలి. ఎల్ నినో ప్రభావం ఏస్థాయిలో ఉండబోతోందనేది రైతులకు ముందుగానే చెప్పాలి. రైతులకు సరైన సమాచారం అందించగలిగితే... పెట్టుబడి వృధా కాదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఎల్ నినో ఉపద్రవాన్ని అధిగమించడం ఓ సవాల్

"ఇక పశుగ్రాసం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు. పశువులకు దాణా కొరత ఉండకూడదు. పాల ఉత్పత్తి ఎంత మాత్రమూ తగ్గడానికి వీల్లేదు. ఈ మేరకు వీబీజీ రామ్ జీ పథకాన్ని ఎల్ నినోలో పూర్తిగా వినియోగించుకోవాలి. అలాగే ఉద్యాన పంటలకు జీ రామ్ జీ నిధులను వాడుకోవచ్చు. ఎల్ నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం ఓ సవాల్‌గా తీసుకుని పని చేయాలి. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాల సభ్యులను ఎల్ నినో అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. పరిస్థితులను అంచనా వేసేందుకు, రైతులకు సూచనలు చేసేందుకు, అలాగే వాతావరణ పరిస్థితులను.. పంటలను అధ్యయనం చేసేందుకు వ్యవసాయ యూనివర్శిటీ విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలి. ఈ మేరకు ఆర్ఎస్కే సిబ్బందిని కన్వీనర్లుగా నియమించుకుని కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. మంత్రి మొదలుకుని అధికార యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ ఉండాలి. ఎల్ నినోవంటి ఉత్పాతాలు సంభవించిన సందర్భాల్లో డెయిరీ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమలు చేసే విషయంలో శాఖల మధ్య సమన్వయం తప్పకూడదు. కూరగాయల ధరలు సహా నిత్యావసరాలు ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. మొబైల్ రైతు బజార్లను జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చేయాలి. వీటిని రైతులు లేదా డ్వాక్రా మహిళలకు అందించాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు. సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

# స్పీడ్.. క్వాలిటీ.. డెలివరీ



- **ఈ మూడూ లక్ష్యంగా రాజధాని అమరావతి పనులు**
- **అనుకున్న సమయానికి పనులు పూర్తికావాలి**
- **కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం మరింత పెరగాలని.... అనుకున్న సమయానికి ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. స్పీడ్, క్వాలిటీ, డెలివరీ లక్ష్యంగా రాజధాని పనులు జరగాలన్నారు. గతంతో పోలిస్తే పనుల్లో వేగం కొంతమేర పెరిగినా... ఇంకా వేగం పెంచాలన్నారు.

ఒక నిర్మాణ సంస్థగా రాజధాని పనులు చేపట్టడం గొప్ప అవకాశమని... ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. ఆర్థికంగా ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం





చూస్తున్న నేపథ్యంలో... పనుల్లో ఎక్కడా జాప్యం ఉండకూదని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో రాజధాని అమరావతి నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజధానిలో 95 ప్రాజెక్టులకు సంబంధించి రూ.50,999 కోట్ల విలువైన పనులు చేపట్టగా... నెలకు కనీసం 7.92 శాతం పనులు జరగాలని సూచించారు. భూసేకరణ, నిధుల సమీకరణ, అనుమతులు, డిజైన్లవంటి అంశాల్లో అన్ని శాఖలు, ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అమరావతి అంటే... కేవలం 29 గ్రామాల సమాహారంగా కాకుండా విజయవాడ, గుంటూరుతో కలిపి చూడాలన్నారు. అందుకు తగినవిధంగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల ప్రాజెక్ట్ పనులు జరగాలన్నారు. రోడ్ల నిర్మాణంతోపాటు పచ్చదనం పెంపుపైనా దృష్టిపెట్టాలని సూచించారు. తాను కూడా స్వయంగా ఇకపై రాజధాని పనులను పరిశీలిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ సాయిప్రసాద్, ఉన్నతాధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


## రైతును ఆదుకోండి

**సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి విజ్ఞప్తి**



అమరావతి (చైతన్య రథం): ఎల్ నినో కారణంగా తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి ఈమేరకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 54 శాతం తక్కువగా వర్షపాతం నమోదైందని, 249 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని వివరించారు. అదేవిధంగా మంచినీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ... ప్రభుత్వం ఇప్పటికే ఎల్ నినో సమస్యపై దృష్టి సారించిందని, ఆగస్ట్ 3నుంచి అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. తాగునీటి సమస్య రాకుండా ఉండేలా యంత్రాగానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వం దృష్టికి రామకృష్ణ తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే భూమా వివరణ తీసుకోండి: చంద్రబాబు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పరిణామాలపై తెదేపా అధిష్ఠానం అసంతృప్తిగా ఉంది. అహోబిలం దేవస్థానం టెండర్ల వివాదంపై సీఎం చంద్రబాబుకు నేరుగా ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను పిలిచి వివరణ తీసుకోవాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు ఆదేశించారు. అఖిలప్రియతో బుధవారం మాట్లాడాలని సీఎం సూచించారు.

## లిఫ్టర్ అజయ్‌బాబుకు సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్య రథం): గ్లాస్గో 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో పురుషుల 79 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ ఈవెంట్‌లో రజత పతకం సాధించిన వల్లూరి అజయ్ బాబుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత అయిన తండ్రి వల్లూరి శ్రీనివాసరావు అడుగుజాడల్లో నడుస్తూ, అజయ్ ఎంతో అంకితభావంతో ఒక గొప్ప క్రీడా వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాడు. అతని ఈ అద్భుతమైన విజయం ఆంధ్రప్రదేశ్‌కు, దేశానికి గర్వకారణం. ప్రపంచ వేదికపై భారతదేశ క్రీడా నైపుణ్యాన్ని అతను ఇలాగే ఉన్నతస్థాయికి తీసుకువెళ్లాలని ఆశిస్తున్నాము" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): పారిశ్రామికవేత్త, మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూరి హరిశ్చంద్ర ప్రసాద్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు పెడుతూ.. "మొదటి తరానికి చెందిన పారిశ్రామికవేత్తగా, ఆంధ్రా బిర్లాగా ప్రసిద్ధికెక్కిన ఆంధ్ర షుగర్స్ సంస్థ వ్యవస్థాపకులు, మాజీ శాసనసభ్యులు ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను" అని పేర్కొన్నారు.

# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా
- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ



అమరావతి (చైతన్య రథం): క్యాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విభాగాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్ఏఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విభాగాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్, ఆధునిక జన్యు చికిత్సా విధానాలను వినియోగించి క్యాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది.

ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటంతోపాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది.

## వైద్యరంగంలో పరిశోధనలకు క్వాంటం వ్యాలీ సేవలు

ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యంలాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన క్యాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్స్‌ఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్‌తోపాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం వ్యాలీనుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలన్నారు. కార్యక్రమంలో సీఎస్ జి సాయిప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ ప్రవీణ్ రావు, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరింత వేగంగా..

### భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తిచేయండి
### ప్రధాని పర్యటన విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి
### ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



భోగాపురం (చైతన్య రథం): విజయనగరం జిల్లా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లలో మరింత వేగం పెరగాలని, త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, ప్రధాని పర్యటన విజయవంతానికి ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఆగష్టు 1న రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై భోగాపురం విమానాశ్రయంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడుతో కలిసి అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారుల పనులు, పార్కింగ్, టెర్మినల్ బిల్డింగ్, బహిరంగ సభ వేదిక, భద్రత, జనసమీకరణ, ప్రోటోకాల్ గ్యాలరీ, భోజనం, రవాణా ఏర్పాట్లపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నారా లోకేష్ పలు సూచనలు చేశారు. "విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి 32 నియోజకవర్గాల నుంచి దాదాపు 3 లక్షలమంది హాజరవుతారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి" అని ఆదేశించారు. బహిరంగ సభ వేదికలో వీవీఐపీ సీటింగ్ సామర్థ్యాన్ని 520 నుంచి వెయ్యికి పెంచామని, వీఐపీ 3వేలు, వెయ్యిమంది ఛాంపియన్స్, విమానాశ్రయానికి భూములిచ్చిన వారు ఆసీనులయ్యేలా ఏర్పాట్లు చేసినట్టు అధికారులు వివరించారు. విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల కోసం ప్రధాన రహదారికి ఇరువైపులా 20 భోజనం కౌంటర్లు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు. విద్యార్థుల విషయంలో అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కె అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, కొలుసు పార్థసారథి, బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, కళా వెంకట్రావు, ఏలూరి సాంబశివరావు, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, అరిమిల్లి రాధాకృష్ణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారు రాజేష్, కార్యక్రమాల కమిటీ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, స్టేట్ మీడియా కోఆర్డినేటర్ బీవీ రాముడు, ప్రధాని పర్యటన నోడల్ అధికారి ఎంటీ కృష్ణబాబుతోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# చేసే పనిలోనే భగవంతుడున్నాడు!

### ధర్మరాజులు స్వామి ఆలయాన్ని సందర్శించిన భువనేశ్వరి



కుప్పం (చైతన్య రథం): మనం చేసే పనిలోనే భగవంతుడు కొలువుదీరి ఉంటాడని, ఆ చింతనే ఏ పనిలోనైనా ముందుకు నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం గుడుపల్లి మండలం యమగానిపల్లెలో ధర్మరాజులు స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. టీటీడీ ఆధ్వర్యంలో రూ.8 కోట్లతో చేపట్టిన ధర్మరాజుల స్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్న భువనేశ్వరి.. అది తన అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచిస్తూ.. తన కుటుంబం మొత్తం ప్రజాసేవలోనే తలమునకలైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రజా సేవకు అంకితమైన చంద్రబాబును ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని గుర్తు చేసుకున్నారు. గతంలో అసెంబ్లీలోనే వ్యక్తిత్వ హననానికి పాల్పడిన ప్రజలే సరైన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానిస్తూ.. ఆనాడు చంద్రబాబుపై చేసిన అవినీతి ఆరోపణలు లేశమాత్రం నిరూపించలేకపోయారని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.56కోట్లతో 139 దేవాలయాలు నిర్మిస్తున్నారని వివరిస్తూ.. గత ప్రభుత్వంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను గుర్తు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని, ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటించాలని రాష్ట్ర ప్రజలకు నారా భువనేశ్వరి హితవు పలికారు.

# కుప్పం అభిమానాన్ని ఎన్నటికీ విస్మరించను

### - అగరం మహిళలతో ముఖాముఖిలో భువనమ్మ



కుప్పం (చైతన్య రథం): నాపై కుప్పం ప్రజలు చూపించే ఆదరాభిమానాలను ఎన్నటికీ విస్మరించనని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఉద్వేగంగా ప్రకటించారు. కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం గుడుపల్లి మండలం అగరం గ్రామంలో పర్యటించి.. అక్కడి మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. "గత ప్రభుత్వంలో ప్రజలు ధైర్యంగా మాట్లాడిన పరిస్థితులు లేవు. టీడీపీ కార్యకర్తలు ఎన్నో కేసులు ఎదుర్కొన్నారు. అయినా పార్టీ జెండా వదల్లేదు. రాష్ట్రాన్ని బాగు చేయడం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయి. సుపరిపాలన అందిస్తారనే నమ్మకంతో ప్రజలు కూటమిని గెలిపించారు. కుప్పం ప్రజలు నాపై చూపిస్తున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. కుప్పం ప్రజలే మా కుటుంబం. మహిళల ఆర్థిక స్వావలంబనకు సీఎం చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను తెచ్చారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబానికి అండగా ఉండొచ్చు. పేదల కుటుంబాలను ఆదుకునేందుకే పీ-4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లనుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం గొప్ప విషయం. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు" అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

- విద్యార్థులకు నావంతు ప్రేరణనివ్వడం సంతోషం
- నిరంతర కృషితోనే విజయాలు సాధ్యం
- క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత శిఖరాలు ఖాయం
- విద్యార్థులతో సమావేశంలో నారా భువనేశ్వరి పిలుపు



కుప్పం (చైతన్య రథం): ఒక్కరోజులో ఏ ఒక్కరికీ విజయాలు సాధ్యం కావని, విజయాలు నిరంతర కృషితోనే సాధ్యమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. భారత దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని అంటూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం పీఇఎస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. విద్యార్థుల క్రీడలను వీక్షించి, క్విజ్ పోటీలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "విద్యార్థులతో కలిసి క్విజ్‌లో పాల్గొనడం ఆనందంగా ఉంది. యువత చేతిలోనే మన దేశ భవిష్యత్ ఉంది. మీరంతా ఎంచుకున్న రంగంలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. ఎంతోమంది విద్యార్థులను కలుస్తూ వారి లక్ష్య సాధనకు నా వంతుగా ప్రేరణ కలిగించడం చాలా సంతోషంగా ఉంది. లక్ష్యంతో ముందుకెళ్తే టీచర్, ఇంజనీర్, డాక్టర్, బిజినెస్ మ్యాన్, పోలీస్, ఐఏఎస్ , ఐపీఎస్ ఏదైనా సాధించవచ్చు. ఏ ఒక్కరోజులోనో ఏ విజయమూ సాధ్యం కాదు. నిరంతర కృషితోనే అది సాధ్యం" అని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎలా ఉండాలో మార్గదర్శక నిర్దేశనం చేస్తూ.. "తెల్లవారుజామున లేవడం, పనిలో తల్లిదండ్రులకు సాయం చేయడం వంటివి విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలి. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేము. గురువులు మార్గదర్శకులు. వారిని గౌరవించాలి. కొన్నిసార్లు ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించినా.. అది విద్యార్థులలో క్రమశిక్షణను ఆశించేనని గుర్తు పెట్టుకోండి. క్రమశిక్షణతో జీవిస్తేనే ఉన్నత శిఖరాలు చేరుకోగలం. నేను చెన్నైలోని చర్చ్ పార్క్ ప్రజెంటేషన్ కాన్వెంట్‌లో చదివాను. విద్యార్థి దశనుంచి క్రమశిక్షణ అలవర్చుకోవడం వల్లే ఎంచుకున్న రంగంలో విజయాలు సాధించగలిగాను. ప్రతి ఒక్కరినీ మెప్పించాల్సిన అవసరం లేదు. లక్ష్య సాధనలో ముందుకు వెళ్లడంపైనే దృష్టి పెట్టాలి. అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి. వివేకవంతమైన ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబం ఇబ్బందుల్లో ఉంటే తల్లిదండ్రులకు పిల్లలు అండగా నిలవాలి. నాకు ఎదురైన ఇబ్బందులను అవకాశాలుగా మార్చుకుని ఎదిగాను. తరగతి గది మొదలు వ్యాపారం వరకూ ఎక్కడైనా సరే... సందేహాలు వస్తే భయపడకుండా అడిగి నివృత్తి చేసుకోవాలి. హెరిటేజ్ సంస్థ నిర్వహణలో నాకు వచ్చే సందేహాలను అడిగేందుకు ఏమాత్రం వెనకాడను. తప్పులు జరగడం సహజం. దాన్ని సరిదిద్దుకుని మరోసారి జరగకుండా చూసుకోవడమే ఉత్తమ మార్గం. మంచి వ్యక్తులతో స్నేహం మన ఉన్నతికి దోహదపడుతుంది. మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. మొబైల్, ట్యాబ్‌లను అవసరమైనంత వరకే ఉపయోగించండి. నా మనుమడు దేవాన్ష్ పుస్తకాలు బాగా చదువుతాడు. టీవీ, మొబైల్‌కి దూరంగా ఉంటాడు. నిజాయతీగా ఉండాలి. తప్పు అనిపిస్తే ధైర్యంగా చెప్పగలగాలి. మాతృభూమికి సేవ చేయడం మన బాధ్యత. అలాగే సమాజానికి సేవ చేసేందుకు మనమంతా ముందుండాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందిస్తున్నాయి. విద్యార్థుల చదువుకు చేయూత అందించేందుకు మన ప్రభుత్వం 'తల్లికి వందనం' కింద ఒక్కో బిడ్డకు రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తోంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ప్రైవేటు నుంచి 1.06 లక్షలమంది విద్యార్థులు మళ్లీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా బాలికలు విజ్ఞానం పెంపొందించుకోవడానికి టెక్నాలజీని వినియోగించుకోవాలి. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి. డ్రగ్స్‌తో జీవితాలు నాశనమవుతాయి. వ్యసనాల నుంచి బయటపడటం చాలా కష్టం. పరీక్షల్లో విఫలమవడం జీవితానికి ముగింపు కాదు. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు. అలాంటి చర్యలతో తల్లిదండ్రులు కుంగిపోతారు. యుక్త వయసులో ఆడపిల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను నా తల్లి ఎప్పుడూ చెప్పేవారు. జాతిపిత మహాత్మాగాంధీ, ప్రధాని నరేంద్రమోదీవంటి వారినుంచి స్ఫూర్తి పొందాలి. మహాత్మునిలా సమాజానికి సేవ చేసే గుణం అలవరుచుకోవాలి. విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి" అని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు.

చైతన్యరథం



కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలం కనమలపల్లి గ్రామంలో మంగళవారం నారా భువనేశ్వరి పర్యటించారు. స్కూల్ విద్యార్థులను ఆమె ఆపాయ్యంగా పలకరించారు. అనంతరం వారితో భువనేశ్వరి గ్రూప్ ఫోటో దిగారు.

అగరం గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

గ్రామంలో తాగునీటి అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల వాటర్ ట్యాంక్‌ను భువనేశ్వరి ప్రారంభించారు.














# ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కొందాం

- 'వీబీ జీ రామ్ జీ'తో కరువుకు చెక్
- చిరుధాన్యాలు సాగుపై రైతులు దృష్టి సారించాలి
- నీరులేని చెరువుల్లో పశుగ్రాసం పెంచుదాం
- పొలం కుంటల నిర్మాణానికి 50 శాతం రాయితీ
- వివిధ శాఖల సమీక్షలో మంత్రి సవిత



పెనుకొండ/శ్రీసత్యసాయి(చైతన్యరథం): కరోనా కంటే ప్రమా దకమైన ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులను వీబీ జీ రామ్ జీ పథకంతో ధీటుగా ఎదుర్కొందామని మంత్రి ఎస్.సవిత దిశా నిర్దేశం చేశారు. రాబోయే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టు కుని నీటి ఆధారమైన పంటలకు బదులు చిరుధాన్యాల సాగును రైతులు చేపట్టాలని సూచించారు. జల జీవన్ మిషన్ కింద రూ.11.50 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో తాగునీటి కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌నినోను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో ఎదుర్కో వాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఎల్‌నినోపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పెను కొండ ఆర్డీవో కార్యాలయంలో ఎల్‌నినో - వర్షాభావ పరిస్థితులు ఎదుర్కోవడంపై వ్యవసాయ, రెవెన్యూ, హార్టీకల్చర్, గ్రామీణాభి వృద్ధి శాఖాధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. దక్షిణ భారతంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు అధికా రులు హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి అనంతపురంలో కరువు మరింత తీవ్రంగా ఉండే అవకాశముందన్నారు.

సాగు, తాగునీటి కష్టాల నుంచి గట్టెక్కేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫామ్ పాండ్స్(పొలం కుంటలు) నిర్మాణానికి హార్టీకల్చర్ ద్వారా 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వర్షపు నీటితో పాటు వృథాగా పోయే నీటిని ఈ కుంటల్లోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెంచడంతో పాటు సాగు నీటిని సంరక్షించుకునే అవకా శం కలుగుతుందన్నారు. ఒక్కో ఫాం పాండ్ నిర్మాణానికి రూ. 1.80 లక్షలు వ్యయం కాగా, ప్రభుత్వం రూ.90 వేలు రాయితీ అందిస్తుందని తెలిపారు.

**చిరు ధాన్యాలు సాగు చేద్దాం**

ఎల్‌నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు రైతులు గట్టెక్కాల తక్కువ నీటి ఆధారిత పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. చిరు ధాన్యాల సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, ఈ దిశగా రైతులు ఆలోచించాలని సూచించారు. ఎల్‌నినోపై గ్రామా ల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా ఉన్న చెరువులను గుర్తించి నీరు లేని చోట పశు గ్రాసం పెంచడానికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులకు ఆదేశించారు. సాగు చేసిన పశు గ్రాసాన్ని రైతులకు అందజేయాలని స్పష్టంచేశారు. అధికారులు ఎప్పటి కప్పుడు నీటి తొట్టెలను నింపి పశువుల దాహాన్ని తీర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జలజీవన్ మిషన్ కింద రూ.11.50 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో తాగునీటి కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, వ్యవసాయం, రెవెన్యూ, హార్టీకల్చర్, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు పాల్గొన్నారు.

# కుక్కతోక వంకర జగన్‌రెడ్డి తీరు


- డీఎస్సీపై సవాల్ విసిరితే నిరసనలు ఏమిటి?
- ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలి
- వైసీపీ హయాంలో గ్రూప్ 1లో అక్రమాలు
- మంత్రులు డోలా, గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): కుక్కతోక వంకరన్నట్టు ప్రజలు ఛీకొట్టినా జగన్ అండ్ కో తమ తీరు మార్చుకోకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. డీఎస్సీపై ఆరోపణలు నిరూపించమని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరితే జగన్ అండ్ కో పారిపోయి నేడు నిరస నలు చేయడమేంటి? పదేపదే అసత్యాలు ప్రచారం చేస్తూ మీ రాజకీయ లబ్ధికోసం కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానిస్తారా? నాడు జగన్ ఎన్నికల ముందు ప్రతి ఏటా మెగా డీఎస్సీ అని ప్రగల్భాలు పలికి అధికారంలో ఉన్న ఐదేళ్లు కనీసం ఒక టీచర్ పోస్ట్ భర్తీ చేయకుండా నిరుద్యోగులను వంచించా రు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార దర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల కుటుంబాల్లో వెలుగులు నింపాం. అది చూసి ఓర్వలేకనే జగన్ అండ్ కో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కొని తన కార్య కర్తలతో నిరసనలు చేయించడం కాదు.. జగన్‌కి ధైర్యం ఉంటే డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలి. వైసీపీ హయాంలోనే గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలకు పాల్పడి అర్హులైన వారికి అన్యాయం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ అండ్ కో చేయని అక్రమాలు లేవని ధ్వజమెత్తారు.

# 29 వేల రేషన్ దుకాణాలు బలోపేతం

## - పైలట్ ప్రాజెక్ట్‌గా డిజిటల్ వాలెట్‌తో సబ్సిడీ
## - పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థలో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకా ణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు.

ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్‌ఎఫ్ఐడీ టెక్నాలజీని అమలు చేస్తున్నామని తెలిపారు. డిజిటల్ వాలెట్ విధానం ద్వారా సబ్సిడీల పంపిణీకి పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెప్పారు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల కమిషన్ పెంపునకు కేంద్రం సూత్రప్రా యంగా అంగీకారం తెలిపిందని తెలిపారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపా రు. మిల్లర్లతో చర్చలు జరిపామని, ప్రస్తుతం కిలో రైస్ ధర రూ.52 వద్ద ఉండేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ వెరైటీ రైస్‌ను అందుబాటు లోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో రజత పతకం

### ఏపీ క్రీడాకారుడికి శాప్‌చైర్మన్ అభినందనలు



అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెయిట్‌లిఫ్టర్ వల్లూరి అజయ్‌బాబు కామన్వెల్త్ గేమ్స్-2026లో చారిత్రాత్మక ప్రదర్శన కనబరిచారు. గ్లాస్గోలో జరిగిన పురుషుల 79 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రజత పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మొత్తం 330 కిలోలు (స్నాచ్ 149 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ 181 కిలోలు) ఎత్తి అద్భు త ప్రతిభ కనబరిచారు. అజయ్‌బాబు విజయం ఆంధ్రప్రదేశ్ యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రశంసించారు. ఈ ఘన విజయం సాధించిన అజయ్‌బాబుకు శాప్ తరపున అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి భారత దేశానికి, రాష్ట్రానికి మరిన్ని పతకాలు తీసుకురావాలని ఆకాం క్షించారు.



# ప్రధాని పర్యటన ఏర్పాట్ల పరిశీలన

భోగాపురం/విజయనగరం(చైతన్యరథం): భోగాపురంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లలో భాగంగా సభా వేదికకు చేరుకునే రహదారులను సహచర మంత్రులతో కలిసి ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హైవే నుంచి భోగా పురం వచ్చే అప్రోచ్ రోడ్లను ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధాని సభకు హాజరయ్యే ప్రజలు సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలాలకు సులభంగా చేరుకునేలాగా అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా అప్రోచ్ రోడ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ఆదిమిల్లి రాధాకృష్ణ నడికుదుటి ఈశ్వరరావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, సీఎం ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ మంతెన వెంకట సత్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## గాజువాకలో రూ.2 వేల కోట్ల భూమిని

# బ్యాంకుల జప్తు నుంచి కాపాడతాం

### అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘురామకృష్ణరాజు



అమరావతి(చైతన్యరథం): విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గంలో దాదాపు రూ.2 వేల కోట్లు విలువ చేసే 174.43 ఎకరాల భూమిని బ్యాంకుల జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తామని ఉప సభాపతి, అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘురామకృష్ణరాజు వెల్లడించారు. మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో ఫిర్యాదుల కమిటీ సమావేశం జరిగింది. అనంతరం అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, గురజాల జగన్ మోహన్, విష్ణుకుమార్‌రాజుతో కలిసి మీడియా నిర్వహించారు. ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ పరిశ్రమ నెలకొల్పేందుకు 1981లో రాష్ట్ర ప్రభుత్వం 174.43 ఎకరాల భూమిని కేటాయించగా ఆ సంస్థ దివాలా తీయడంతో ప్రస్తుతం ఆ భూమి జప్తునకు గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఏపి రిఫ్రాక్టరీస్ సంస్థ భూములు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆర్-కార్డులు(రీహాబిలిటేషన్ కార్డులు) అంశాలపై అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఫిర్యాదుల కమిటీ సమావేశంలో సభ్యులందరితో కలిసి చర్చించామని పేర్కొన్నారు. దీనిపై ఆగస్టు మొదటి వారంలో ఉన్నతాధికారులు, బ్యాంకర్లతో మరోసారి ఫిర్యాదుల కమిటీ సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ దివాలా తీయడంతో జాతీయ రహదారి-16కి ఆనుకుని ఉన్న విలువైన భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చిన భూమిని జప్తు చేసుకునేందుకు చేపడుతున్న ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్‌కు భూములిచ్చిన వారి పునరావాసం కోసం ఇచ్చిన ఆర్-కార్డులకు సంబంధించి 1203 మందికి రెగ్యులరైజేషన్ పెండింగ్‌లో ఉంచారని, వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నామని చెప్పారు.

# సర్పంచ్, కార్యదర్శి, వీఆర్వోల వేధింపులు

- ఇంటికి కొళాయి కనెక్షన్, విద్యుత్,
- పొజిషన్ సర్టిఫికెట్ అందకుండా ఇబ్బందులు
- పక్కనే ఉన్న హద్దుదారుడితో కలిసి నిర్వాకం
- ఆడపిల్లలు పుట్టారని అత్తమామల వేధింపులు
- మంజూరైన స్థలానికి రూ.5 లక్షల డిమాండ్
- ఇవ్వకపోతే అట్రాసిటీ కేసు పెడతానని వేధింపులు
- పత్రాలున్నా భూ సర్వేకు అడ్డుపడుతున్న భూబకాసురులు
- ప్రజావినతుల్లో సమస్యలపై బాధితుల వినతిపత్రాలు
- అర్జీలు స్వీకరించిన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ,
- ఏపీఎంఎఫ్‌సీ చైర్మన్ అహ్మద్, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమానికి అర్జీదారులు సమస్యలపై గోడు వెళ్లబోసుకున్నారు. శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అర్జీలు స్వీకరించారు. కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం గ్రామానికి పెదసింగు పద్మ తన సమస్యను వివరిస్తూ జీవన ఉపాధి కోసం విజ యవాడలో నివసిస్తున్నాం. "స్థానికులు కారు" అనే నెపంతో గ్రామ సర్పంచ్ బడుగు శ్రీను, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో ప్రసాద్, కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హద్దుదారుడైన బడుగు రాంబాబు కుటుంబంతో వీరంతా చేతులు కలిపి తమ సొంత స్థలంలో ఉన్న ఇంటికి తాగునీటి కనెక్షన్, విద్యుత్ సౌక ర్యం, పొజిషన్ సర్టిఫికెట్ అందకుండా అడుగడుగునా అడ్డుపడు తున్నారు. సొంత ఊరిలో మాకున్న ఆస్తికి ప్రాథమిక వసతులు కల్పించకుండా స్థానిక అధికారులు, ప్రతినిధులు వేధిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

#### అత్తింటి నుంచి వేధింపులు

తిరుపతి జిల్లా చిట్వేల్ మండలం నేతివారిపల్లి గ్రామానికి చెందిన బుర్రు లక్ష్మీదేవి సమస్య వివరిస్తూ బుర్రు సుబ్రమణ్యంతో వివాహమైన తర్వాత ఇద్దరు ఆడపిల్లలు పుట్టారనే సాకుతో అత్త బుర్రు చెంగమ్మ, మామ బుర్రు సుబ్బరాయుడు చిత్రహింసలు పెట్టడం ప్రారంభించారు. కువైట్‌లో ఉన్న భర్తకు ఫోన్‌లో మొరపెట్టుకుంటే చనిపోమంటూ బెదిరించేవాడు. ఇదే క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో మరిది తనపై బలాత్కారానికి పాల్ప డ్డాడు. 2022లో కువైట్ నుంచి తిరిగొచ్చిన భర్త, అత్తమామలు, మరిదులు (వెంకట సుబ్బయ్య, శివ), తోడికోడలు శ్వేత కలిసి తనను, తన పిల్లలను తీవ్రంగా కొట్టి ఇంటి నుంచి బయటకు తోసేశారు. భర్త కువైట్‌లో వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని ఆమెను పెళ్లి చేసుకునేందుకు సిద్ధపడ్డాడు. పుట్టింట్లో ఉండలేక పిల్లలను తీసుకుని రైల్వేకోడూరులో బాడుగ ఇంట్లో ఉంటుండగా ఆరుగురు అక్కడికి కూడా వచ్చి దాడి చేసి ఇల్లు ఖాళీ చేయించి బెదిరింపులకు దిగారు. తిరుపతి ఎస్పీ, రేణిగుంట డీఎస్పీ, కోడూరు సీఐ, చిట్వేల్ ఎస్ఐ చుట్టూ తిరిగినా తమకు ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్య ను పరిష్కరించాలని కోరారు.

#### డబ్బు కోసం బెదిరింపులు

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెకు చెందిన చిన్నకొండ రామచంద్ర గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెంబరు 725లో 0.03 సెంట్ల ఇంటి స్థలాన్ని తహశీల్దార్ ద్వారా మంజూరు చేశారు. చెంచర్ల ఆంజనేయులు (దండోరా నాయకుడు) అనే వ్యక్తి ప్రవే శించి "నీ పట్టా రద్దు చేయిస్తా" అని భయభ్రాంతులకు గురి చేశాడు. స్థలం దక్కాలంటే రూ.5 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసి ఇప్పటికే తమ వద్ద నుంచి రూ.2 లక్షలు నగదు వసూలు చేశాడు. మిగిలిన రూ.3 లక్షలు డబ్బులు వెంటనే ఇవ్వాలని లేకపోతే అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బంది పెడతానని తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

#### భూమి ఆక్రమించి దౌర్జన్యం

వైఎస్సార్ కడప జిల్లా వీరబల్లి మండలం సోమవరం వడ్డపల్లికి చెందిన భూశెట్టి సుబ్బరాయుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలోని ఖాతా నెంబరు 0624లో తమకు భూమి ఉంది. వీరబల్లికి చెందిన యర్రపురెడ్డి పెద్దరెడ్డి అనే వ్యక్తి తమ భూమిలోని కొన్ని సర్వే నంబర్లను అక్రమంగా ఆక్రమించి దౌర్జన్యానికి దిగుతున్నాడు. భూమి కొలతల కోసం ఎన్నిసార్లు ప్రభుత్వానికి చలానా కట్టినా, పొలానికి వస్తున్న రెవెన్యూ అధికారులను సర్వే చేయనివ్వకుండా రాజకీయ పలుకుబడితో అడ్డుకుంటున్నాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్క రించాలని కోరాడు.

#### భూమికి నకిలీ పత్రాలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం తూర్పుగుడ్లదొన గ్రామానికి చెందిన పట్నం వెంకటేశ్వరుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబరు 66 లో ఉన్న 7 ఎకరాల 51 సెంట్లు (7-51 సెంట్లు) మెట్ట భూమి ఉంది. తమ గ్రామానికి చెందిన గజ్జెల ఆదిశేషారెడ్డి, అతని సోదరుడు సుబ్బారెడ్డి వారి కుమార్తె కలిసి సదరు భూమిని తామే కొనుగోలు చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ నకిలీ కాగితాల ఆధారంగా పొలంలోకి వచ్చి తమతో గొడవలకు దిగు తూ వేధింపులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

#### దేవాదాయ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు

గుంటూరుకు చెందిన దేవేంద్రరావు, రంగా వరప్రసాదరావు, జవ్వాది శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గుంటూరు సిటీ నెహ్రూనగర్ మెయిన్ రోడ్డులోని (డి.నెం. 213/ఎ) స్థలాన్ని 1941 నాటి మూల దస్తావేజు ఆధారంగా 1982లో శీదా అంకారావు కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజిం చారు. 13 మంది నివాసితులు కొనుగోలు ఒప్పందాలు, రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజుల ద్వారా చట్టబద్ధంగా కొనుగోలు చేశాం. గతంలో ఈ స్థలంపై దాఖలైన కోర్టు కేసులో ది.20-12-1988న కోర్టు నివాసితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా గుంటూరు నగరపాలక సంస్థ మున్సిపల్ చట్టం ప్రకారం 1989 నుంచి ఇళ్లకు పన్నులు విధిస్తుండగా తాము క్రమం తప్ప కుండా పన్నులు చెల్లిస్తున్నాం. ఇటీవల దేవాదాయ శాఖ అధికారు లు వచ్చి "ఈ భూమి మాది, ఖాళీ చేయండి" అని నోటీసులు ఇస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ ఇళ్లకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు.

#### భూమికి దొంగ రిజిస్ట్రేషన్.. తప్పుడు కేసులు

నంద్యాల జిల్లా వెలుగోడు మండలం మెతుకూరు గ్రామానికి చెందిన బందపల్లి సరసమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. బండి ఆత్మకూరు మండలం నారాయణవరం గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 903హెచ్, 850జీలో తమకు భూమి ఉంది. 1995లో కొంత భూమిని విడిపించుకుని సుమారు 2.80 ఎకరాలు విక్రయించాం. మిగిలిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుని పోలీసుల అండ దండలతో తమపైనే కేసులు పెట్టి పంటలు వేసుకుంటున్నారు. సర్వేయర్ తప్పుడు వివరాలతో విచారణ నివేదిక తయారు చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

#### నిశ్చితార్థం చేసుకుని పెళ్లికి నిరాకరణ

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన సృజన గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ ఎల్లారి అజ్రత్ తనని వివాహం చేసుకుంటానని నమ్మించి నిశ్చితార్థం చేసుకున్నాడు. తన కుటుంబ సభ్యుల నుంచి రూ.4 లక్షల నగదు, సుమారు 20 గ్రాముల బంగారు నగలు, ఇతర విలువైన వస్తువులను తీసుకున్నాడు. తర్వాత వివాహం చేసుకోవడానికి నిరాకరించాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

#### భూమి కౌలుకు తీసుకుని ఆక్రమణ యత్నం

గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన షేక్ షాజాది సమస్యను వివరిస్తూ తమకు అమరావతి మండలం నెమలికల్లు గ్రామంలోని సర్వే నంబర్లు 165/1, 165/2, 165/3 పరిధిలోని తన భర్తగారి తండ్రి మొహిద్దీన్ సాహెబ్, వారి అన్న హుస్సేన్ సాహెబ్‌లకు చెందిన మాగాణి భూమి ఉంది. తాము పొన్నూరుకు వలస వచ్చి స్థిరపడ్డాం. భూమిని బంధువులకు కౌలుకు ఇవ్వగా వారి పేర్ల మీద పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించుకుని, భూమి తమదేనంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

చైతన్యరథం

# పార్టీ లైన్‌ను దాటను.. దాటబోను

- సీఎం చంద్రబాబు ఆదేశాలను ఎప్పుడూ గౌరవిస్తా
- తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారు
- భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకుంటా
- విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ వివరణతో సంతృప్తి చెందిన అధిష్ఠానం



అమరావతి(చైతన్యరథం): ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభకు హాజరైన అంశంపై వస్తున్న విమర్శలపై విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, సీనియర్ నేత బొండా ఉమామహేశ్వరరావు స్పందించారు. తాను కేవలం ఆ కార్యక్రమానికి మాత్రమే హాజర య్యానని, తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించి సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేశారని పేర్కొన్నారు. కాపు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముద్రగడ సంస్మరణ సభకు అన్ని పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారని తెలిపారు. ఆ సభలో తాను పాల్గొనడంలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. 'సభలో నేను కూర్చున్న కుర్చీ పక్కకు వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు వచ్చి పలకరించారు. అది వాస్తవం. కానీ దాన్ని వేరే విధంగా ప్రచారం చేస్తున్నారు' అని పేర్కొన్నారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం బాధా కరమని తెలిపారు. ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానానికి పూర్తి వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. తాను ఎప్పుడూ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు. టీడీపీ అధి ష్టానం నిర్ణయాలను, ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలను ఎప్పుడూ గౌరవిస్తానని చెప్పారు. 'నేను ఎప్పుడూ పార్టీ లైన్ దాటలేదు.. భవిష్యత్తులో కూడా దాటను. నేను ఎలాంటి తప్పు చేయలేదు.. చేయను' అని స్పష్టం చేశారు. కాగా, దివంగత ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభలో టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు పాల్గొనడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబుతో బొండా ఉమా వేదిక పంచుకోవడం, ఇద్దరూ సన్నిహితంగా మెలగడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న టీడీపీ అధిష్ఠానం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో వివరణ ఇవ్వాలని బొండా ఉమాను ఆదేశించింది. దాంతో ఆయన త్రిసభ్య కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వడంతో పార్టీ అధిష్ఠానం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పార్టీ నేత లు పల్లా శ్రీనివాస్, మంత్రి నిమ్మల రామానాయుడు బొండా ఉమాకు పలు సూచనలు చేసినట్లు సమాచారం. పార్టీలో అంతర్గ తంగా చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా ఎందుకు మాట్లా డాల్సి వచ్చిందని వారు ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గానికి టీడీపీ చేసిన మేలు, ప్రత్యర్థి పార్టీ చేసిన ద్రోహం గురించి మీకు బాగా తెలుసు కదా? అని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభకు హాజరైన విషయాన్ని మాత్రం తాము తప్పుబట్టడం లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే సభ అనంతరం బొండా ఉమా చేసిన వ్యాఖ్యలు పార్టీకి నష్టం కలిగించేలా ఉన్నందునే వివరణ కోరాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని తీవ్రంగా విమర్శించిన వ్యక్తులతో సఖ్యతగా కనిపించడం పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయని వారు అభిప్రాయపడ్డారు. అలాగే తమ వ్యాఖ్యలను వక్రీకరించే అవకాశం ఉన్న మీడియా సంస్థలకు ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారని కూడా బొండా ఉమాను ప్రశ్నించినట్లు సమాచారం. దీనిపై స్పందించిన బోండా ఉమా సమన్వయ లోపం కారణం గానే కొన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరణ ఇచ్చారు. తాను ఎప్పుడూ పార్టీ అధిష్టానానికి వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తిని కాదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బొండా ఉమ వివరణతో సంతృప్తి చెందిన పార్టీ అధిష్ఠానం ఈ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## రెండోరోజూ ఇంటింటికి తెలుగుదేశం విజయవంతం

- 2,18,619 ఇళ్లను సందర్శించిన పార్టీ శ్రేణులు
- సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు సమీక్ష

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికి తెలుగుదేశం 2026" కార్యక్రమం రెండో రోజూ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగింది. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ప్రజలను నేరుగా కలుస్తూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. రెండో రోజు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,18,619 ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. రాష్ట్రంలోని 1,875 క్లస్టర్లలో 1,827 క్లస్టర్లలో (97.4%), అలాగే 8,750 యూనిట్లలో 6,680 యూని ట్లలో (76.5%) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలుగుదేశం పార్టీ చర్యలు చేపడుతోంది. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రెండో రోజు కూడా కుప్పంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొని ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను చేరవేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోంది.

# మహిళలను వేధించడమే వైసీపీ నేతల నైజం

- ఇందుకు నిదర్శనమే జోగి కుటుంబ ఉదంతం
- సొంత ఇంట్లో మహిళలకు న్యాయం చేయలేని జగన్.. రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారు?
- తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన చరిత్ర జగన్‌ది.. కోడలిని కట్నం కోసం వేధించిన చరిత్ర జోగిది
- ప్రభుత్వంపై విమర్శలు చేసే వైసీపీ మహిళా నేతలు.. సొంత పార్టీ నేత కోడలిపై దాడి జరిగితే ఎక్కడ దాక్కున్నారు?
- రోజా, విడదల రజిని, వరుదు కల్యాణి, శ్యామల ఎందుకు స్పందించడం లేదు?
- అంబటి, గోరంట్ల మాధవ్, అవంతి, అమర్‌నాథ్ వంటి నేతలంతా మహిళలను అవమానించిన వారే
- మాజీ మంత్రి, ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ నాయకుల వ్యవహారశైలి చూస్తుంటే "ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున మేయదు" అనే సామెత గుర్తుకు వస్తోందని మాజీ మంత్రి, ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత వ్యాఖ్యానించారు. జగన్‌రెడ్డి మెప్పు కోసమే వైసీపీ నాయకులంతా అదేబాటలో నడుస్తూ ప్రజలకు తప్పుదారి చూపించే రాజకీయాలు చేస్తున్నారని విమ ర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం మీడియా సమా వేశంలో ఆమె మాట్లాడుతూ కాసుల కోసం సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి బయట కు గెంటేసిన చరిత్ర జగన్‌రెడ్డిదైతే... అదనపు కట్నం కోసం కన్న కోడలిని నరకయాతనకు గురిచేసిన చరిత్ర జోగి రమేష్‌ది. అధినాయకుడి తీరు ఎలా ఉంటే.. ఆయన కింద ఉండే నాయకుల తీరు కూడా అలాగే ఉంటుందనడానికి ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనం. ప్రజాసేవలో ఉన్నామని చెప్పుకునే ఒక నాయకుడి ఇంట్లో కట్న వేధింపుల పేరుతో ఒక ఆడపిల్లపై ఎంత దారుణంగా హింస జరిగిందో ఆమె ఇచ్చిన ఫిర్యాదే చెబుతోందని పేర్కొన్నారు.

### జగన్‌రెడ్డి, సోకాల్ మహిళా నేతలు నోరుమెదపరే

బాధితురాలిని గోవాకు తీసుకెళ్లి చంపడానికి ప్రయత్నించడం, మేడపై నుంచి తోసేయాలని చూడటం, మానసికంగా, శారీరకంగా టార్చర్ పెట్టడం అత్యంత నీచమైన చర్య. దీనిపై జగన్మోహన్ రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదు? కూటమి ప్రభుత్వం ఏ మంచి పని చేసినా ప్రతిదానికీ మైకుల ముందుకు వచ్చి నీచమైన ఆలోచనలతో తప్పుగా చిత్రీకరించే సోకాల్డ్ మహిళా నేతలు రోజా, విడదల రజిని, వరుదు కల్యాణి, శ్యామల తదితరులు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు? అని ప్రశ్నించారు. సమస్య అనేది ఏ పార్టీ మహిళకు వచ్చినా సరే స్పందించే గుణం ఉండాలి. సొంత పార్టీ నాయకుడు తప్పు చేస్తే సైలెంట్‌గా ఉంటూ రాజకీయం కోసం నోరేసుకుని మాట్లాడే ఈ గొడ్డలి పార్టీ మహిళా నేతల ఉపన్యాసాలు వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు. మహిళ లకు కనీస గౌరవం ఇవ్వని వైసీపీ నేతలు సుద్దులు చెప్పడం తక్షణమే ఆపాలి. జోగి రమేష్ గారి కోడలికి జరిగిన అన్యాయంపై జగన్‌రెడ్డి, ఆ పార్టీ మహిళా నేతలు రాష్ట్ర ప్రజలకు తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను అవమానించడం, క్యారెక్టర్ అసాసినేషన్ చేయడం, కట్నాల కోసం వేధించడమే వైసీపీ నేతల నైజమని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా వరకట్న దురాచారాన్ని అరికట్టాలని పెద్దఎత్తున ఉద్యమాలు జరుగుతుంటే ప్రజాసేవలో ఉన్నామని చెప్పుకునే మాజీ మంత్రి ఇంట్లోనే ఒక మహిళను కట్నం కోసం ఇంత దారుణంగా వేధించ డం సిగ్గుచేటు. మహిళలు ఎవరైనా తమపై జరుగుతున్న అన్యా యాలను ప్రశ్నిస్తే చాలు..వారిపై సోషల్‌మీడియాలో క్యారెక్టర్ అసాసినేషన్ చేయించడం వైసీపీకి అలవాటుగా మారింది. ఈ హక్కు మీకు ఎవరిచ్చారు? జోగి రమేష్ అమ్మవారి సాక్షిగా కర్పూ రం వెలిగించి ఎన్నో అబద్ధాలు చెప్పారు. అమ్మ వారు చాలా పవర్ ఫుల్. దేవుళ్ల దగ్గర మోసాలు, అబద్ధాలు చెప్తే ఊరుకోరు, శిక్ష వెంటనే పడుతుంది. జోగి రమేష్ కోడలి కన్నీటికి తాడేపల్లి పెద్దలు ఖచ్చితంగా సమాధానం చెప్పాల్సిందే. గతంలో అంబటి రాంబాబు, గోరంట్ల మాధవ్, అవంతి శ్రీనివాస్, గుడివాడ అమర్‌నాథ్... ఇలా ఒకరా ఇద్దరా? వైసీపీలోని నేతలంతా మహి ళలను అవమానించడం, జుగుప్సాకరమైన పనులు చేయడం, వారిని మనోవేదనకు గురి చేయడంలో పోటీ పడ్డారు. వైసీపీ అరాచక పాలనను భరించలేకే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇకపై కూడా మీ వైఖరి మార్చుకోకపోతే గుండు సున్నా రావడం, డిపాజిట్లు కూడా దక్కకపోవడం ఖాయం. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# ఆర్టీజీఎస్ పనితీరు అద్భుతం

## రాజస్థాన్ ఐటీ బృందం ప్రశంసలు



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐటీ శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం సందర్శించింది. ఈ బృందానికి ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ స్వాగతం పలికి ఆర్టీజీఎస్ పనితీరు గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఆర్టీజీఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డేటా డ్రివెన్ గవర్నెన్స్ ఆశయాలు, డేటా లేక్ ద్వారా ఒనగూరు తున్న ప్రయోజనాల గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వంలోని 40 శాఖాల్లోని ఒక చోటకు తీసుకొ చ్చి అతిపెద్ద డేటాలేక్‌ను రూపొందించామన్నారు. కృత్రిమ మేధ ద్వారా ఈ డేటా ఆధారంగా పాలన మరింత సరళతరం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా పలు రకాల యూస్ కేసెస్ రూపొందించామని తెలిపారు. ఆర్టీజీఎస్ సీసీటీవీ360 ద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షణలో పోలీసులకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తోందన్నారు. అవేర్ విభాగం ద్వారా వాతావ రణ మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి ప్రాణ నష్టం, ఆస్తినష్టం వాటిల్ల కుండా ముందస్తుగానే ఆయా ప్రాంతంలోని ప్రభుత్వ యంత్రాం గాన్ని, పౌరులను ముందస్తుగానే అప్రమత్తం చేసేలా ఈ వ్యవస్థ పనిచేస్తోందన్నారు. కేవలం వాతావరణం గురించి మాత్రమే కాకుండా, ఇప్పుడు ఈ విభాగం ద్వారా రైతులకు ఆగ్రో అడ్వైజరీ కూడా ఇస్తున్నామని వివరించారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో నీటి నిల్వ పరిస్థితులను, ఆయా ప్రాంతాల్లో కురిసే వర్షాలు, నీటి లభ్యతలను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీజీఎస్ పనితీరు అద్భుతంగా ఉందని, ఇతర రాష్ట్రాల కు ఈ వ్యవస్థ ఆదర్శప్రాయంగా ఉందని రాజస్థాన్ ప్రభుత్వ అధికారులు కొనియాడారు. ఈ సమావేశంలో రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థ రాజ్‌కాంప్ ఇన్ఫో సర్వీసెస్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ లక్ష్మీకాంత్ కటార, రాజస్థాన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్టుమెం ట్‌కు చెందిన బ్రహ్మగుప్త సెంటర్ ఆఫ్ ఫ్రంటీయర్ టెక్నాలజీస్ సంస్థ నోడల్ ఆఫీసర్ రమేష్ దవాండ, డిప్యూటీ డైరెక్టర్ నితీష్ కుమార్ జంగడి, ఆర్టీజీఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.శ్రీఖర్ తదితరులు పాల్గొన్నారు.







అంగరంగ వైభవంగా

# సింహాచలం గిరి ప్రదక్షిణ

## లక్షలాదిగా పోటెత్తిన భక్తజనం

విశాఖపట్నం(చైతన్యరథం): సింహాచలం గిరి ప్రదక్షిణకు మంగళవారం వేకువజాము నుంచే భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. భారీగా తరలివచ్చిన భక్తులు సింహాద్రి అప్పన్న నామస్మరణతో ముందుకు కదులుతున్నారు. దీంతో గిరి ప్రదక్షిణ మార్గాలన్నీ కిటకిట లాడుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానికులు అల్పాహారం, తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను డ్రోన్ల ద్వారా గుర్తించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గిరి ప్రదక్షిణ మార్గాల్లో 33 చోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. అత్యవసర సేవల నిమిత్తం 26 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. అధికారులు, పోలీసుల సమన్వయంతో ప్రశాంత వాతా వరణంలో గిరి ప్రదక్షిణ కొనసాగుతోంది.

# నాడు దగా... నేడు దన్ను

## పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం 'అభయహస్తం' - మద్దతు ధరతో ఊరట, రికార్డు స్థాయిలో కొనుగోళ్లు



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో పరుగెత్తిస్తూ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అభయహస్తం అందించింది. గత ఐదేళ్ల వైసీపీ చీకటి పాలనలో అడుగడుగునా దగాపడి మద్దతు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోయిన పొగాకు రైతులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కొండంత భరోసానిచ్చింది. రైతును రాజు చేయడమే ధ్యేయంగా అడుగులు వేస్తూ మార్కెట్‌లో రైతులు ఎక్కడా నష్టపోకుండా రక్షణ కల్పించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వంతో రాత్రింబవళ్లు సంప్రదింపులు జరిపి మార్కెట్ ప్రతిష్టంభనను తొలగించడంలో కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది.

### వైసీపీ ఐదేళ్ల ఘోర వైఫల్యం - దగాపడ్డ పొగాకు రైతులు

గత వైసీపీ హయాంలో బర్లీ పొగాకు రైతులు నరకయాతన వర్ణనాతీతం. 2020-23 మధ్య కాలంలో బర్లీ పొగాకు ధరలు క్వింటాకు రూ.10వేలలోపే పడిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో కేవలం రూ.7,000-రూ.8,000కే తెగనమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించింది. 2024లో కిలో ధర రూ.240 కూడా దాటకపోవడంతో రైతులకు కనీసం పెట్టుబడి కూడా రాలేదు. నాణ్యత సాకుతో బహుళ జాతి కంపెనీలు రైతులను విచ్చలవిడిగా దోచుకుంటున్నా ఆనాటి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. కేంద్రానికి నివేదికలు పంపే నాథుడే కరువయ్యాడు. 2022 డిసెంబరులో 'మాండూస్' తుఫాను వల్ల ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 40వేల హెక్టార్లలో పంట తుడిచిపెట్టుకుపోయి రూ.30 కోట్లకు పైగా నష్టం వాటిల్లినా వైసీపీ సర్కారు పైసా పరిహారం ఇవ్వలేదు. చివరకు జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే 20 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నా ఆనాటి పాలకులు కనికరించలేదు.

### సీఎం చంద్రబాబు రాజనీతి - ఢిల్లీ స్థాయిలో చక్రం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగారు. వేలం కేంద్రాల్లో ధరల పతనంతో నష్టపోతున్న రైతుల్ని ఆదుకోవాలని కేంద్ర వాణిజ్య శాఖకు అత్యవసర లేఖ రాశారు. 'మార్కెట్లో పొగాకు రకం ఏదైనా సరే కిలో ధర రూ.200 కంటే తగ్గాడానికి వీల్లేదు. వేలం కేంద్రాల్లో 'నో బిడ్', 'లో బిడ్' అనే మాటలే వినిపించకూడదు' అని కంపెనీలను గట్టిగా హెచ్చరించారు. బోర్డు పరిధి దాటి దొంగచాటుగా రైతులను మోసం చేస్తే అరెస్టులు తప్పవని ఉక్కుపాదం మోపారు. 2014-19లో టీడీపీ హయాంలోనూ కేంద్రంతో చర్చించి ధరల పతనాన్ని అడ్డుకున్న అనుభవంతో బాబు ఇప్పుడు కూడా కేంద్రంతో సమన్వయం సాధించి ఉమ్మడిగా రూ.188 కోట్ల ఆర్థిక భద్రతను రైతులకు అందుబాటులోకి తెచ్చారు.

కరెంట్ అనాలిసిస్

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

బి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### చారిత్రాత్మక ఊరట-రూ.20 ధర లోటు భర్తీ

రైతులకు  కొండంత అండగా నిలుస్తూ కిలో పొగాకుపై ఏకంగా రూ.20 చొప్పున ధర లోటు భర్తీని అందిస్తూ కూటమి ప్రభుత్వం అత్యంత సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఏకంగా 9.4 కోట్ల కిలోల పొగాకును నేరుగా కొనుగోలు చేయాలని దృఢనిశ్చయంతో అడుగులు వేసింది. అంతే కాకుండా వ్యాపారులతో జరిపిన సమర్థవంతమైన చర్చల ఫలితంగా బ్రైట్ రకానికి రూ.240, మీడియం రకానికి రూ.190, లో-గ్రేడ్ రకానికి రూ.110 కంటే తగ్గకుండా గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు చేపట్టింది. దీనికి తోడు, HD బర్లీ పొగాకుకు క్వింటాకు రూ.12,500 కనీస మద్దతు ధర (MSP) నిర్ణయించడమే కాకుండా ఐటీసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏకంగా 20 మిలియన్ కిలోల పొగాకును ఎంఎస్‌పీ ధరకే కొనుగోలు చేసేలా హుకుం జారీ చేసి రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది.

### రికార్డు స్థాయిలో కొనుగోళ్లు - రైతులకు దక్కిన ఫలితాలు

2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో 1.94 లక్షల హెక్టార్లలో ఏకంగా 470 మిలియన్ కిలోల పొగాకు దిగుబడి సాధించడమే కాకుండా కొనుగోళ్లలోనూ ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించింది. వినుకొండ పరిధిలో తెల్ల బర్లీ పొగాకును ఒప్పంద వ్యవసాయ విధానం



ద్వారా 150 మిలియన్ కిలోలను వ్యాపార సంస్థలతో 100 శాతం కొనుగోలు చేయించారు. 80 మిలియన్ కిలోల HD బర్లీ (నల్ల బర్లీ) ఉత్పత్తిలో ఇప్పటివరకు 81 శాతం (64.72 మిలియన్ కిలోలు) కొనుగోళ్లు పూర్తి చేశారు. ఇందులో ప్రభుత్వం స్వయంగా మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి 19.80 మిలియన్ కిలోలు, మరో 23 ప్రైవేట్ కంపెనీలతో సమన్వయం చేసి 44.92 మిలియన్ కిలోల కొనుగోళ్లు జరిగేలా చూసింది. ఇక FCV వర్జీనియా పొగాకు విభాగంలో 240 మిలియన్ కిలోలు కొనుగోలు చేయించి 100 శాతం మార్కెటింగ్ పూర్తి చేయడమే కాకుండా 142 మిలియన్ కిలోలకే అనుమతి ఉన్నప్పటికీ అదనంగా పండిన 206 మిలియన్ కిలోల పొగాకుపై ఎలాంటి జరిమానా (పెనాల్టీ) పడకుండా కేంద్రం నుంచి ప్రత్యేక మినహాయింపు తెప్పించి దాదాపు 43,125 మంది రైతు కుటుంబాలకు కొండంత మేలు చేకూర్చింది. వీటన్నింటికీ తోడు ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న బర్లీ రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం వారికి గొప్ప ఆర్థిక వెసులుబాటు కల్పించింది.



### విజనరీ పాలన - ప్రత్యామ్నాయ సాగు దిశగా అడుగులు

కేవలం తాత్కాలిక ఊరటకే పరిమితం కాకుండా భవిష్యత్తు ప్రమాదాలను నివారించేందుకు కూటమి ప్రభుత్వం పంటల వైవిధ్యీకరణను ముందుకు తెచ్చింది. 2025-26 రబీ సీజన్లో బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో మార్కెట్ ఒత్తిడికి గురయ్యే 33,344 హెక్టార్ల HD బర్లీ పొగాకు స్థానంలో శనగ, మినుము, పెసలు, జొన్న, మొక్కజొన్న, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ లాభదాయక పంటల సాగు వైపు రైతులను విజయవంతంగా మళ్లించింది.

### జాతీయ స్థాయిలో ఏపీ రికార్డు - ప్రతిష్ట పెంచిన కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వ విజన్ పాలనకు 2024-25 గణాంకాలే సజీవ సాక్ష్యం. గత ఏడాదితో పోలిస్తే పొగాకు సాగు విస్తీర్ణం 65.47 శాతం, ఉత్పత్తి 56.52 శాతం మేర పెరిగాయి. హెక్టారుకు సగటు దిగుబడి 2.25 టన్నులుగా నమోదైంది. జాతీయ సగటు (2.11 టన్నులు) సైతం దాటేసింది. ఫలితంగా దేశవ్యాప్తంగా పొగాకు సాగులో ఆంధ్రప్రదేశ్ ఏకంగా రెండో స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించింది.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నడిసంద్రంలో మునిగి పోయిన పొగాకు రంగానికి చంద్రబాబు దార్శనికత, కూటమి ప్రభుత్వ సంక్షేమ విజన్ మళ్లీ ప్రాణం పోశాయి. రైతు శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ పాలన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలుపుతోందనడానికి ఈ విజయాలే నిదర్శనం.

చైతన్యరథం




# భూమికి ధీమా... యజమానికి భరోసా

## రెవెన్యూ శాఖలో 'రికార్డు' సంస్కరణలు

### డిజిటల్ లాకింగ్ నుంచి ఆటోమ్యుటేషన్ వరకు 'కూటమి' మార్క్ పాలన

**ఒక కుటుంబానికి ఇల్లు ఎంత విలువైనదో... ఒక రైతుకు భూమి అంతకంటే విలువైనది. భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదు... తరతరాల కష్టం, కుటుంబ భవిష్యత్తు, ఆర్థిక భద్రతకు ప్రతీక. అలాంటి భూమిపై యాజమాన్య హక్కుల విషయంలో ప్రజల్లో ఎలాంటి అనుమానం, భయం, అస్పష్టత ఉండకూడదన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ శాఖలో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఒకప్పుడు భూముల రికార్డులపై సందేహాలు, రీ-సర్వేపై వేలాది అభ్యంతరాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, భూ మాఫియా అక్రమాలు ప్రజల్లో ఆందోళన కలిగించగా... నేడు అదే శాఖ సాంకేతికత, పారదర్శకత, చట్టబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. "ప్రజల భూమి... ప్రజల హక్కు" అనే సూత్రాన్ని కార్యరూపంలో చూపిస్తూ భూ హక్కుల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది.**

#### భూమిపై హక్కులకు శాశ్వత రక్షణ

గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అత్యంత కీలకమైన నిర్ణయం ప్రజల భూములకు సంపూర్ణ రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయడం. గత ప్రభుత్వ హయాంలో భూములపై ఏర్పడిన అనిశ్చితిని తొలగిస్తూ ప్రజల్లో మళ్లీ విశ్వాసాన్ని నింపింది.

ఈ లక్ష్యంతో...

- భూ యజమాని అనుమతి లేకుండా ఎలాంటి రిజిస్ట్రేషన్ జరగకుండా డిజిటల్ లాకింగ్ వ్యవస్థ అమలు.
- ప్రతి రిజిస్ట్రేషన్‌కు ఓటీపీ ఆధారిత ధ్రువీకరణ తప్పనిసరి.
- ఆధార్, బయోమెట్రిక్ ధ్రువీకరణతో మోసాలకు అడ్డుకట్ట.
- బ్లాక్‌చెయిన్ ఆధారిత భద్రతా వ్యవస్థల అమలు.
- వాట్సాప్ ద్వారా భూ సేవలను అందుబాటులోకి తీసుకురావడం.

ఈ సంస్కరణలతో భూమి యజమానికి తెలియకుండా ఆస్తి బదిలీ చేసే అవకాశాలకు ప్రభుత్వం పూర్తిగా చెక్ పెట్టింది.

#### రీ-సర్వేకు కొత్త దిశ... ప్రజల అభిప్రాయానికే ప్రాధాన్యం

రీ-సర్వే ప్రక్రియలో వచ్చిన వేలాది అభ్యంతరాలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ప్రజలే కేంద్ర బిందువుగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి నెలా 9వ తేదీన ప్రత్యేక ఫిర్యాదు పరిష్కార కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

భూ యజమానుల సమక్షంలోనే...

- సరిహద్దుల నిర్ధారణ
- ప్రజాభిప్రాయ సేకరణ
- అభ్యంతరాల పరిష్కారం
- భూ రికార్డుల ధ్రువీకరణ
- తుది ఆమోద ప్రక్రియ

అమలు చేస్తూ రీ-సర్వేను పూర్తిగా ప్రజా భాగస్వామ్య ప్రక్రియగా మార్చింది.

#### 2.04 లక్షల ఎకరాల భూ సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు

సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది ప్రభుత్వం.

రాష్ట్రవ్యాప్తంగా... 2.04 లక్షల ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలు గుర్తింపు



- జిల్లా స్థాయిలో ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు
- పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారం... ద్వారా భూములపై న్యాయమైన హక్కులను కాపాడే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

#### 24 లక్షల పట్టాదారు పాస్‌బుక్‌లు... క్యూఆర్ కోడ్‌తో భద్రత

భూ యజమాన్యానికి చట్టబద్ధ గుర్తింపుగా నిలిచే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రభుత్వం వేగవంతం చేసింది.

ఇప్పటికే 24 లక్షలకు పైగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల జారీ

- త్వరలో మరో 1.90 లక్షల పాస్ బుక్‌ల పంపిణీ
- క్యూఆర్ కోడ్ ఆధారిత భద్రత
- నకిలీ పాస్ పుస్తకాలకు పూర్తిస్థాయి అడ్డుకట్ట

#### రిజిస్ట్రేషన్ పూర్తయితే... మ్యుటేషన్ కూడా పూర్తయినట్టే

ప్రజలు నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని ప్రభుత్వం తొలగించింది.

రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే ఆటోమేటిక్ మ్యుటేషన్

- రికార్డుల తక్షణ నవీకరణ
- సేవల వేగవంతం
- అవినీతికి అడ్డుకట్ట... వంటి సంస్కరణలు ప్రజలకు పెద్ద ఊరటనిచ్చాయి.




#### రిజిస్ట్రేషన్ శాఖలో డిజిటల్ విప్లవం

గత రెండేళ్లలో రిజిస్ట్రేషన్ శాఖ పూర్తిగా సాంకేతికత ఆధారిత సేవా సంస్థగా మారింది. ప్రధాన సంస్కరణలివే...

- ఆన్‌లైన్ సేవలు
- డిజిటల్ డాక్యుమెంట్ నిల్వ
- ఆధార్ ఆధారిత ధ్రువీకరణ
- బయోమెట్రిక్ భద్రత
- ఓటీపీ వెరిఫికేషన్
- డిజిటల్ ఆర్కైవింగ్
- బ్లాక్‌చెయిన్ ఆధారిత రికార్డు రక్షణ... వంటి చర్యలు దేశంలోనే అత్యాధునిక భూ పరిపాలన వ్యవస్థగా ఏపీని నిలబెడుతున్నాయి.

#### భూ మాఫియాపై రాజీలేని పోరాటం

ప్రజల భూములను అక్రమంగా ఆక్రమించే వారిపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించింది.

- నకిలీ పత్రాల తయారీదారులపై కేసులు
- సీఐడీ విచారణలు
- అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్యలు
- డిప్యూటీ కలెక్టర్ సహా పలువురు అధికారులపై శాఖాపరమైన చర్యలు
- భూ మాఫియాపై చట్టపరమైన కఠిన చర్యలు.. ద్వారా భూముల రక్షణలో ప్రభుత్వం రాజీపడబోదనే స్పష్టమైన సంకేతం ఇచ్చింది.


#### పెట్టుబడులకు పునాది... పారదర్శక భూ పరిపాలన

పెట్టుబడిదారులకు అత్యంత అవసరమైన అంశం స్పష్టమైన భూ రికార్డులు.

గత రెండేళ్లలో...

- రూ.23 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ
- ఇప్పటికే రూ.11 లక్షల కోట్లకు పైగా అమలు
- 10 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు

ఈ పెట్టుబడులకు అవసరంగా...



- పరిశ్రమలకు 12,142 ఎకరాలు
- గ్రీన్ ఎనర్జీకి 40వేల ఎకరాలు
- పర్యాటక రంగానికి 470 ఎకరాలు కేటాయించడం ద్వారా రెవెన్యూ శాఖ అభివృద్ధికి బలమైన పునాది వేసింది.

#### పరిశ్రమలు... పర్యాటకం... ఐటీకి భూ సంస్కరణలే బలం

విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, శ్రీకాకుళం, అనంతపురం తదితర ప్రాంతాల్లో భారీ పెట్టుబడులకు అనువైన భూముల మ్యాపింగ్ పూర్తి చేయడం ద్వారా పరిశ్రమలు, ఐటీ, పర్యాటక రంగాల విస్తరణకు ప్రభుత్వం మార్గం సుగమం చేసింది.

#### భవిష్యత్తు లక్ష్యం... పూర్తిస్థాయి డిజిటల్ భూ పరిపాలన

రాబోయే రోజుల్లో...

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- 100 శాతం పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ
- ప్రతి రిజిస్ట్రేషన్‌కు సంపూర్ణ డిజిటల్ భద్రత
- అన్ని భూములకు డిజిటల్ లాకింగ్
- అన్ని జిల్లాల్లో ఆటో మ్యూటేషన్
- పూర్తిస్థాయి పేపర్‌లెస్ రెవెన్యూ సేవలు అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.


#### ప్రజల విశ్వాసమే ప్రభుత్వ విజయానికి నిదర్శనం

రెవెన్యూ శాఖ అంటే ఒకప్పుడు ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరగడం, ఆలస్యం, వివాదాలు, అనిశ్చితి గుర్తుకు వచ్చేవి. కానీ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అదే శాఖను పారదర్శకత, సాంకేతికత, వేగం, భద్రతకు ప్రతీకగా మార్చింది. భూమిపై యాజమాన్య హక్కులను సంపూర్ణంగా ప్రజల చేతుల్లోనే ఉంచుతూ... నకిలీ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేస్తూ... రైతుల భూములకు చట్టబద్ధ రక్షణ కల్పిస్తూ... పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతూ... డిజిటల్ భూ పరిపాలనలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

"ప్రజల భూమి... ప్రజల హక్కు" అనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తూ, భూ హక్కుల పరిరక్షణలో కొత్త చరిత్రను సృష్టించిన రెండేళ్లుగా ఈ రెవెన్యూ సంస్కరణలు నిలిచిపోతాయి.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు





## కూటమిపై గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



బలిజిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ప్రజాసంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను మంగళవారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అందజేశారు. బలిజిపేట మండలం పెద్దింపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి పనులపై ఆయన అక్కడి ప్రజలకు వివరించారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథకంలోకి తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలూ కష్టపడి పనిచేస్తున్నారని, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని గొడ్డలిపార్టీ నాయకులు కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు కార్యకర్తలంతా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించాలన్నారు. పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళలు ఎక్కడికక్కడ కర్పూర హారత్తులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వర్షంలో తడుస్తూ ఎమ్మెల్యే తమ ప్రచారాన్ని కొనసాగించారు. బిందెల డాన్స్, మరగాళ్ల నృత్యంతో ప్రజలు ఎమ్మెల్యేను గ్రామంలో ఇంటింటికి తీసుకువెళ్లారు. ప్రజల కోరిక మేరకు గ్రామంలోని రామమందిరం నిర్మాణానికి ప్రభుత్వం తరపున రూ.40 లక్షలు, తన స్వంత నిధులు రెండు లక్షలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలో పరిష్కరిస్తామని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం-2, స్త్రీ శక్తి, చేనేతలకు 200, 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000, అన్నదాత సుఖీభవ కింద రైతుకు ఏటా రూ.20వేలు, 269 అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5లకే భోజనం, పేదలకు 5 లక్షల ఇళ్ళు, మత్స్యకారులు సేవలో ఏటా రూ.20వేలు అందజేస్తున్నదన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కోనసీమ అభివృద్ధికి కూటమి కంకణం : మంత్రి వాసంశెట్టి సుభాష్

**●సమన్వయంతో ముందుకు సాగుదాం... ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్దాం**



కొత్తపేట (చైతన్యరథం): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి - సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగి ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రతినెలా ఒక ఎమ్మెల్యే నివాసంలో నిర్వహిస్తున్న సమన్వయ సమావేశం మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టిందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పరిశ్రమలు రాష్ట్రాన్ని వీడిపోయాయని, యువత ఉపాధి అవకాశాలు కోల్పోయారని, రైతులు, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. విధ్వంసం చేయటం సులువని, అభివృద్ధి చేయడానికి ఎంతో దూరదృష్టి కావాలని మంత్రి అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

## ఇంటింటికీ సంక్షేమాభివృద్ధి కూటమితోనే సాధ్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు సమగ్ర అభివృద్ధిని వేగవంతం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఇంటింటికీ టీడీపీ -- ఇంటింటికీ సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నగరంలోని 11వ డివిజన్‌లో డివిజన్ ఇన్‌చార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై వివరాలు తెలియజేస్తూ ప్రత్యేక కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందన్నారు. 'సూపర్ సిక్స్' హామీల అమలుతో రాష్ట్ర ప్రజల్లో విశ్వాసం పెరిగిందని చెప్పారు. సామాజిక భద్రతా పింఛన్లను రూ.4 వేల నుంచి వివిధ కేటగిరీల వారికి రూ.6 వేల, రూ.10 వేల, రూ.15 వేల వరకు పెంచడం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించామన్నారు.

## ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): ఆగస్టు 1వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, పార్కింగ్, అతిథుల రాకపోకలు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన ద్వారాలు తెరుస్తుందని, పరిశ్రమలు, పర్యాటకం, ఐటీ, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ విమానాశ్రయం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఈ కల సాకారమైందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.

## గిరిజన సంక్షేమానికి ఎలాంటి డోకా రానివ్వం

**●రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



గిరిజన సంక్షేమాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ పెద్దమనసుతోనే వ్యవహరిస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. పాడేరు కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి అధ్యక్షతన గిరిజన చట్టాల పరిరక్షణ విషయమై అంతర్ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సౌజన్యంతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అమలు చేస్తున్న విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. ఆదివాసీ చట్టాలకు ఎలాంటి విఘాతం రాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో నూరు శాతం ఉద్యోగాలు కల్పన కోసం మొట్టమొదట కృషి చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం అన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం జీవో నం 3 సర్వోన్నత న్యాయస్థానంలో రద్దుకు గల కారణాలపై వివరించారు. దాని పునరుద్ధరణకు న్యాయపరంగా కూడా ఎలాంటి చిక్కులు లేకుండా ముందుకు సాగేలా కసరత్తు ప్రాముఖ్యమన్నారు.దీనిపై పలు ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో మాట్లాడి వారి యొక్క సూచనలు, సలహాలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గిరిజన పక్షపాతి అనే విషయాన్ని ఆదివాసీ సమాజం గుర్తుంచుకోవాలని సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం మన్యం, పోలవరం జిల్లా కలెక్టర్లు సమక్షంలో ఈ సమావేశం నిర్వహించారు. యావత్తు గిరిజనప్రాంత ప్రయోజనాలు సంరక్షించే విధానంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ కుమార్, పాడేరు నియోజక వర్గ ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి, తెదేపా అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి, సివెరి అబ్రహం, కలెక్టర్ దినేష్ కుమార్, టి.నిశాంతి, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు మొట్టడం రామారావు, రామారావు, పలువురు ఆదివాసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, గ్రామల సమాగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు (చైతన్యరథం): 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండో రోజు వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మంగళవారం అమృతలూరు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అమృతలూరు గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.28 లక్షలతో అభివృద్ధి పనులు, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.10 లక్షలతో తాగునీటి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 67 గృహాల నిర్మాణం పూర్తయి లబ్దిదారులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అమృతలూరులో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పూర్ణకుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## SASCI నిధుల వినియోగంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

**●రాజ్యసభలో ఎంపీ సానా సతీష్‌బాబు ప్రశ్నకు కేంద్రం వెల్లడి**



న్యూఢిల్లీ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం (2019--2024) హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయ పథకం (SASCI) కింద భారీగా నిధులు విడుదల చేసినప్పటికీ, వాటి వినియోగంలో నిర్లక్ష్యం చోటుచేసుకుందని రాజ్యసభలో వెల్లడైంది. మంగళవారం రాజ్యసభలో టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 2020-21 నుంచి 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్‌కు SASCI నిధుల కింద రూ.19,707.19 కోట్లు మంజూరు చేయగా, రూ.19,287.72 కోట్లు విడుదలయ్యాయి. అయితే అందులో రూ.17,993.75 కోట్లు మాత్రమే వినియోగించినట్లు పేర్కొంది. అంటే, కేంద్రం విడుదల చేసిన నిధుల్లో దాదాపు రూ.1,294 కోట్లు వినియోగం కాకుండా మిగిలిపోయినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాది కాలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం విడుదల చేసిన రూ.7,901.56 కోట్లలో దాదాపు 90 శాతం నిధులు వినియోగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

## జంగారెడ్డిగూడెం 2 కె రన్‌ను విజయవంతం చేయండి

**● పిలుపునిచ్చిన టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): నేడు ఉదయం 6 గంటలకు జంగారెడ్డిగూడెం బస్ స్టాండ్ నుండి అశ్వారావుపేట రోడ్డు లోని బాయ్స్ హైస్కూలు వరకు రెండు కిలోమీటర్ల మేర నిర్వహించనున్న 2కె రన్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యాం చంద్రశేషు పిలుపునిచ్చారు. మంగళవారం జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో జీవి మాల్, వేణు హాస్పిటల్, చందనబ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ 2కె రన్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన టీషర్ట్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండేళ్లలో 90శాతం హామీలు అమలు : ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి (చైతన్యరథం): కూటమి పాలన రెండేళ్లలో 90 శాతం హామీలు అమలు చేశామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రూరల్ మండలం కట్టావారిపాలెంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రెండేళ్ల కూటమి పాలన నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి పాలన అందుతున్న సంక్షేమం, అభివృద్ధిపై విచారించారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి గర్వంగా వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించగలుగుతున్నామన్నారు. రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రజల అవసరం ఎంతో ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో శరవేగంగా రాష్ట్రాభివృద్ధి



విజయవాడ (చైతన్యరథం): కూటమి రెండేళ్ల పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత బుద్దా వెంకన్న సూచనల మేరకు 38వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సురభి బాలు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక 38వ డివిజన్ కుమ్మరిపాలెం సెంటర్ 52వ బూత్ నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌రావు పాల్గొని కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నందం భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి ఈశ్వరరావు, యూనిట్ ఇన్‌ఛార్జ్ మారోజు మోహన్, కంభంపాటి దుర్గారావు, బూత్ కన్వీనర్లు దొడ్డి సత్తిబాబు, చింతపల్లి సత్యనారాయణ, షేక్ యూసుబ్, విజయలక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధం...

## వైసీపీ నేత పేర్ని నానికి టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి సవాల్



మచిలీపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృష్ణాజిల్లా పెనమలూరు పర్యటన సందర్భంగా డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలకు ఘాటుగా స్పందిస్తూ " జగన్ మోహన్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారని", అదే స్ఫూర్తితో వైసీపీ నేత పేర్ని నానికి తాను కూడా బహిరంగ చర్చకు సిద్ధమని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి సవాల్ విసిరారు. మంత్రి నారా లోకేష్.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి "డీఎస్సీపై ఎలాంటి అవకతవకలు జరిగాయని భావిస్తే బహిరంగ చర్చకు రండి. సమయం, వేదిక మీరు నిర్ణయించండి" అని సవాల్ విసిరారని గుర్తు చేశారు. "లోకేష్ వరకు ఎందుకు? నేను తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా, మీరు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బహిరంగ చర్చకు రండి. తేదీ, సమయం, వేదిక మీరే నిర్ణయించండి. నేను వచ్చి చర్చకు సిద్ధంగా ఉంటాను" అని గురుమూర్తి స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అవినీతి జరగలేదని, ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో నియామక ప్రక్రియ నిర్వహించిందన్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల అమలుపై అధికారులు ఇప్పటికే బహిరంగంగా పూర్తి వివరాలు వెల్లడించారని చెప్పారు. ఆధారాలు లేకుండా అసత్య ప్రచారం చేయడం వల్ల నిజం మారదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 148 రోజుల్లోనే 16,345 మంది యువతకు ఉద్యోగాలు కల్పించడం నారా లోకేష్ గారి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" పేరుతో తిరిగి ప్రారంభించిన ఘనత కూడా నారా లోకేష్‌దేనని పేర్కొన్నారు.

**నిరాధార ఆరోపణలు మానుకోవాలి**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో గౌరవించాల్సిన ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద విధుల కోసం ఉపయోగించిన విషయం రాష్ట్ర ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని దెబ్బతీసిన ఆ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉపాధ్యాయులను సింగపూర్ వంటి దేశాలకు పంపించి ఆధునిక విద్యా విధానాలను అధ్యయనం చేయిస్తున్నారని, ఆ విధానాలను రాష్ట్రంలో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో కృష్ణాజిల్లా నుంచి వెళ్లిపోయిన అశోక్ లేలాండ్ సంస్థను తిరిగి తీసుకురావడంతో పాటు గన్నవరంలోని హెచ్‌సీఎల్ వంటి సంస్థల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. పేదల బియ్యం అక్రమాలు, నకిలీ భూ పట్టాల వ్యవహారాలపై సమాధానం చెప్పాల్సిన పేర్ని నాని, డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## నందివాడ పీఏసీఎస్, గుడివాడ మున్సిపల్ సొసైటీల్లో భారీ అవినీతి

**●ఉదాసీనత వహిస్తే విజిలెన్స్ ఎంక్వైరీ : ఎమ్మెల్యే రాము హెచ్చరిక**



గుడివాడ (చైతన్యరథం): అమాయక రైతులు, కార్మికుల సొమ్ము దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేవారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి ఉండదని ఆయన స్పష్టం చేశారు. గుడివాడ నియోజకవర్గంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, కోఆపరేటివ్ సొసైటీలలో జరుగుతున్న అవినీతిపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం సహకార శాఖ అధికారులతో ప్రజా వేదిక కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రజాధనం దుర్వినియోగం పట్ల ప్రభుత్వం ఉపేక్షించదన్న సంకేతం ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్ రెడ్డి, KDCC బ్యాంక్ CEO శ్యామ్ మనోహర్, డివిజనల్ కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఈశ్వర్, సూపరింటెండెంట్ హరినాథ్, KDCC గుడివాడ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అన్ని స్థాయిల అధికారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి భారీ స్కాం పై తీసుకున్న చర్యలను ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ముఖ్యంగా నందివాడ పీఏసీఎస్‌లో గుడివాడ మున్సిపల్ కోఆపరేటివ్ సొసైటీలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందనీ, ఇంత పెద్ద స్కామ్ జరిగినా ఇంతవరకు ఎలాంటి కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదు? అమాయక రైతులు, కార్మికులు కష్టపడి సంపాదించిన సొమ్మును నష్టపోతుంటే అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. అధికారులు ఉదాసీనతతో ఉంటే రాబోయే రోజుల్లో విజిలెన్స్ విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాము హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, నందివాడ టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, పాల్గొన్నారు.

## కొండపల్లి బొమ్మల ఎగుమతి ప్రోత్సాహంపై పార్లమెంట్‌లో ఎంపీ కేశినేని ప్రశ్న

**● ఎంపీ ప్రశ్నకు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం**




న్యూ ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని జీఎల్-ట్యాగ్ గల కొండపల్లి టాయ్స్ క్లస్టర్‌కు సంబంధించి ముడి పదార్థాల లభ్యత, ఎగుమతి పరిమితులు మరియు సరఫరా-గొలుసు అవసరాలకు సంబంధించి 'జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా' (DEH) చొరవ కింద ఏదైనా అంచనాలపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్రాన్ని ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ సమావేశంలో ఎంపీ ప్రశ్నకు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో కొండపల్లి టాయ్స్ కోసం ప్రభుత్వం ఒక ఉమ్మడి సౌకర్య కేంద్రం, రూపకల్పన మరియు పరీక్షా ప్రయోగశాల లేదా ఎగుమతి సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోందా, అలా అయితే, ప్రతిపాదిత కాలపరిమితితో సహా దాని వివరాలు తెలియజేయాలని ఎంపీ కోరారు. గత మూడు సంవత్సరాలలో కొండపల్లి కళాకారుల కోసం నిర్వహించిన డిజైన్ అభివృద్ధి కార్యక్రమాలు, టెక్నాలజీ ఉన్నతీకరణ వర్క్‌షాప్‌లు మరియు ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమాల వివరాలపై ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద మాట్లాడుతూ... వాణిజ్య శాఖ యొక్క 'జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా' అనే కార్యక్రమం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ద్వారా అమలు చేయబడుతోందని, ఇది దేశ ఎగుమతి వృద్ధిలో ప్రతి జిల్లాను ఒక క్రియాశీల భాగస్వామిగా చేయడం ద్వారా ఎగుమతి ప్రోత్సాహక ప్రయత్నాలను వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమం క్రింద అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో రాష్ట్ర ఎగుమతి ప్రోత్సాహక కమిటీలు, జిల్లా స్థాయిలో జిల్లా ఎగుమతి ప్రోత్సాహక కమిటీల రూపంలో ఒక సంస్థాగత యంత్రాంగం స్థాపించబడింది. వీటికి జిల్లా కలెక్టర్/మేజిస్ట్రేట్ అధ్యక్షత వహిస్తారని కేంద్ర మంత్రి సమాధానం చెప్పారు.

# కూటమి రెండేళ్ల పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది

**●ఇంటింటికీ వెళ్లి కూటమి విజయాలను వివరించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేసి కుప్పంతో పాటు కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల చివరి ప్రాంతాల వరకు సాగు, తాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రూ.36 వేల కోట్లతో 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రహదారుల్లో గుంతలు కూడా పూడ్చకుండా వెళ్లిపోయిందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టి కోతలు లేని నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ట్రూ-అప్‌కు బదులుగా ట్రూ-డౌన్ అమలు చేసి ప్రజలపై భారం తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంటే, వందలాది కేసులు వేసి అడ్డుకునేందుకు ప్రయత్నించారని విమర్శించారు. మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించాలని, వారానికోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని ప్రతిపక్షాలను సూచించారు. జగన్ పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులకు పూర్తి భరోసా కల్పించిందన్నారు. అమరావతి అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అమరావతిలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ నేతల కొత్త డ్రామా : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**●అక్రమాలు జరిగాయని నిరూపిస్తే చర్చకు సిద్ధం**



గుంటూరు (చైతన్యరథం): మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు తమ ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సవాల్ విసిరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని మండిపడ్డారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిన కూటమి ప్రభుత్వ విజయాన్ని జీర్ణించుకోలేక వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందన్నారు. పరీక్షలు రాసి అర్హత సాధించిన అభ్యర్థులను, వారి కష్టాన్ని, వారి కుటుంబాల ఆశయాలను అవమానించే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. వైసీపీ నాయకులు డీఎస్సీపై చేస్తున్న ఆరోపణలు విద్యార్థుల ప్రతిభను కించపరిచే చర్యలేనని, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరినీ అనుమానాస్పదంగా చూపిస్తూ యువతలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై అక్రమాలు జరిగాయని చెబుతున్న వైసీపీ నేతలు బహిరంగ చర్చకు రావాలని పలుమార్లు టీడీపీ ప్రజాప్రతినిధులు సవాలు విసిరినా ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారని ఎద్దేవా చేశారు. నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న వైసీపీ నేతలు ముందుగా తమ ఆరోపణలను నిరూపించాలని సూచించారు. మెగా డీఎస్సీపై కోర్టులను ఆశ్రయించిన వైసీపీ అనుబంధ వర్గాలు అక్కడ కూడా ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయాయని, చివరకు వారి న్యాయవాదులే క్షమాపణలు చెబుతూ కేసులను ఉపసంహరించుకున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాంటి పరిస్థితుల్లోనూ మళ్లీ అదే అంశంపై రాజకీయ డ్రామాలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.

# ఛాంపియన్‌షిప్-2026 క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

**●గ్రామీణ క్రీడాకారులకు గొప్ప వేదికగా అమరావతి ఛాంపియన్‌షిప్**

**●ఖేలో ఇండియా పథకం ద్వారా గన్నవరానికి మల్టీపర్పస్ ఇండోర్ హాల్ తీసుకొస్తాం**



గన్నవరం (చైతన్యరథం): యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడంలో అమరావతి ఛాంపియన్‌షిప్-2026 వంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఉంగుటూరు మండలం అత్కూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) మినీ ఇండోర్ స్పోర్ట్స్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్-2026 క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ఎంపికల అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. గన్నవరం నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అధిక సంఖ్యలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. బ్యాడ్మింటన్, వాలీబాల్, చెస్, యోగా విభాగాల్లో యువత ప్రతిభ కనబర్చాలని సూచించారు. నియోజకవర్గంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నిడమానూరు, దావాజీగూడెం ప్రాంతాల్లో ఇండోర్ స్టేడియాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఖేలో ఇండియా పథకం ద్వారా గన్నవరం నియోజకవర్గానికి మల్టీపర్పస్ ఇండోర్ హాల్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు వెల్లడించారు.

**విద్యార్థులకు పోషకాహారం అందించాలి**

అనంతరం అన్నే సీతారామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఇనాం భూముల సమస్యను పరిష్కరించండి

**● సీఎంకి వినతి పత్రం అందజేసిన కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం**



అమరావతి (చైతన్యరథం): ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... దశాబ్దాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ఇనాం భూముల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి, రైతులకు, భూముల యజమానులకు శాశ్వత న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్య పరిష్కారానికి ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం పొందిన బిల్లును తీసుకువచ్చినప్పటికీ, 2019 ఎన్నికల ముంగిట ఉండటంతో ఆ బిల్లును చట్ట సవరణ రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం సాధ్యం కాలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నెట్టెం రఘురాం గుర్తు చేశారు. 2019-24 మధ్య అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజకీయ కారణాలతో ఆ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన అనంతరం రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వం జి.ఓ. నెం.144ను జారీ చేసిందన్నారు. అయితే, ఇనాం భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించకపోవడంతో రైతులు, భూముల యజమానులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశమై సమస్యను సమగ్రంగా పరిశీలించి, ఇనాం భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి పూర్తిగా తొలగించి, భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేలా అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ వినతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో సమగ్రంగా పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నెట్టెం రఘురాం తెలిపారు.

# సంక్షోభం నుంచి స్వర్ణాంధ్రవైపు కూటమి రెండేళ్ళ పాలన

**●సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): రంగన్నగూడెంలో జరిగిన "ఇంటింటికి రెండేళ్ళ నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం" ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి సమర్ధవంతంగా చేరుస్తూ ప్రచారాన్ని కరపత్రాల ద్వారా ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2 పథకం, ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పెంపు తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా ఈ రెండేళ్ళలో అమలు చేయటం జరిగిందని, రాష్ట్రంలో జలవనరుల రంగానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి ఈ రెండు సంవత్సరాల్లో 24 వేల కోట్లు ఖర్చుచేసి 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయటానికి ప్రణాళిక రూపొందించిందని అన్నారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల్లో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చి కృష్ణాడెల్టాలోని పంటలను కాపాడటానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ప్రకటించిన సూపర్ సిక్స్‌లో భాగంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో ఉద్యోగాల రూపకల్పన, పోలవరం కుడి ప్రధాన కాలువ నుంచి ఏలూరు కాలువకు గోదావరి జలాలను తీసుకువెళ్ళే లింకు ఛానల్‌కు 38 కోట్లు నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయింపు చేయటం కేసరపల్లిలో హెచ్.సి. ఎల్. ఫౌండేషన్ ద్వారా ఎ.ఐ.ఎం.ఎల్. ఉచిత శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయటం, ఏలూరు కాలువ ఆయకట్టును బుడమేరు వరదల నుండి కాపాడటానికి ఎనికేపాడు అండర్ టన్నెల్ సామర్థ్యం 5వేల క్యూసెక్కుల నుండి 25వేల క్యూసెక్కులకు పెంచటానికి 36 కోట్లు నిధులు సాధించి విజయవంతంగా అమలు చేశారని అన్నారు.

# విజయవాడలో పండుగ వాతావరణంలో కూటమి డోర్-టు-డోర్ కార్యక్రమం

విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమము రెండో రోజు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగిందని తెలుగుదేశం యువనేత గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. మంగళవారంనాడు తూర్పు నియోజకవర్గంలోని రెండవ డివిజన్ పడవల రేవు సెంటర్ ప్రాంతంలో డోర్-టు-డోర్ కార్యక్రమములో తెలుగుదేశం యువనేత గద్దె క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమాల గురించి వివరించి ప్రజల నుండి కూడ ప్రభుత్వంపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ రెండేళ్ల కూటమి పాలనపై చేపట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమము తూర్పు నియోజకవర్గంలో రెండవ రోజు పండుగ వాతావరణంలో జరిగిందని తెలిపారు. ప్రజలకు కూటమి పాలన విజయాలను వివరించడానికి వెళు తుంటే ప్రజలే తమకు ఎదురొచ్చి వారికి అందిన సంక్షేమం గురించి ప్రజలకు తెలిపారు.

## పేద గిరిజన కుటుంబాల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

**●సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజన సంక్షేమానికి సమగ్ర కార్యాచరణ**



సర్వేపల్లి (చైతన్యరథం): పేద గిరిజన కుటుంబాల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో గిరిజన కాలనీల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మంగళవారం మనుబోలు మండలం పడమట గిరిజన కాలనీలో "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి కూటమి రెండేళ్ల పాలనపై రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ... మనుబోలు ఎస్సీ బాలికల హాస్టల్‌ను రూ.3 కోట్లతో నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్నామని, సెయిల్ సంస్థ సహకారంతో మనుబోలు పంచాయతీలో సోలార్ వీధి దీపాల ఏర్పాటు చేపడుతున్నామని, రూ.1.12 కోట్లతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయగా, రెండో విడతగా మరో రూ.15 లక్షలు మంజూరు చేశామన్నారు. గొలగమూడిలో బీసీ గురుకుల జూనియర్ కళాశాల ఇప్పటికే ప్రారంభమై మొదటి సంవత్సరం ప్రవేశాలు పూర్తయ్యాయని, మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో విక్రమ సింహపురి యూనివర్సిటీలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కావడం సర్వేపల్లి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కాలేజీ ద్వారా నాలుగు కోర్సుల్లో 240 మంది విద్యార్థులకు సీట్లు కల్పించబడతాయని, వెబ్ ఆప్షన్లు కూడా ఉంటాయన్నారు. కొంత మంది నాయకులు కూటమి ప్రభుత్వంలో నిర్వహించిన మెగా డీఎస్సీపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని, మెగా డీఎస్సీ, కల్తీ మద్యంపై బహిరంగ చర్చకు రావాలని మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరితే తోక ముడిచారని అన్నారు. అవినీతికి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కేరాఫ్ అడ్రస్ అని అలాంటి వ్యక్తి నారా లోకేష్‌పై ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో మరోసారి తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరులో సంక్షేమ విజయాల ఇంటింటి ప్రచారం

**●మంత్రి నారాయణ నాయకత్వంలో అభివృద్ధి కొత్త దిశ : ధర్మవరం**



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు నాయకత్వంలో, 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని 52, 53, 54, 55 బూత్‌లలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికీ విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2, అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎన్టీఆర్ వైద్య సేవలు, సీఎంఆర్ఎఫ్, పేదలకు గృహాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. మంత్రి పొంగూరు నారాయణ నాయకత్వంలో నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత సైకిళ్ల పంపిణీ, తాగునీటి ప్రాజెక్టులు, ఆధునిక రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పారిశుద్ధ్య నిర్వహణ, పేదలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అభివృద్ధి కార్యక్రమాలు నగర రూపురేఖలను మార్చుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరులో ఇంటింటి ప్రచారం చేపట్టిన శ్రేణులు

గిద్దలూరు (చైతన్యరథం): ప్రజల సంక్షేమ, అభివృద్ధి టీడీపీ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం బేస్తవారిపేట టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం 79వ బూత్‌లో స్థానిక పట్టణంలో నిర్వహించిన "ప్రజల వద్దకు ప్రభుత్వం-ప్రతి ఇంటికి సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూతు, కస్టర్, యూనిట్ ఇన్చార్జులు, కార్యకర్తలు, నాయకులు, మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నిరుపేద రోగికి రూ.4.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం

**● కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవ**



కోవూరు (చైతన్యరథం): ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం మండలం ఇసుకపాళెం పంచాయతీ, పోలినాటి చెరువు గ్రామానికి చెందిన షేక్ ఇమాంబాషా కుటుంబసభ్యులకు రూ.4,50,641 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అందజేశారు. షేక్ ఇమాంబాషా రెండు కిడ్నీల సమస్యతో బాధపడుతున్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స ద్వారా రెండు కిడ్నీలు మార్చాల్సి ఉంది. వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక కుటుంబ సభ్యులు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని ఆశ్రయించారు. బాధితుడి పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి సిఫార్సు చేశారు. ఎమ్మెల్యే గవిజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం, చికిత్స కోసం రూ.4,50,641 విలువైన సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరమవుతున్న అర్హులైన పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. తమకు అండగా నిలిచి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



కోడుమూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిదిలో గొల్లలదొడ్డి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.

## పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే కె.ఈ శ్యాం



పత్తికొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరించే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం మంగళవారం పత్తికొండ మండలం వాటికల్లుగుండు గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ. శ్యాం కుమార్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని అన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. మై టీడీపీ యాప్‌లో ప్రతి ఒక్కరు ఫొటోస్ అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. అలాగే బూత్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు ప్రతి కార్యకర్త తప్పనిసరిగా తమ తమ కార్యక్రమాల ఫోటోలను మై టీడీపీ యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పనబాక లక్ష్మీ



తిరుపతి (చైతన్యరథం): "ప్రతి ఇంటికి - ప్రతి కుటుంబానికి ప్రభుత్వం" అనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం తిరుపతి నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్-10, వార్డు-43లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆర్.సి. మునికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు హారతులతో నాయకులకు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్న పనబాక లక్ష్మి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి జరుగుతోందని, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ మన్నారు సుగుణమ్మ, క్లస్టర్ నాయకులు, వార్డు నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# అసత్యాలు పదేపదే వల్లెవేస్తున్న వైసీపీకి రాజకీయ సమాధి తప్పదు

● మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ




రాయదుర్గం (చైతన్యరథం): అసత్యాల పునాదులపై ప్రారంభమైన వైసీపీ తన ప్రస్థానంలో కీలకమైన అంశాల్లో ఏనాడూ నిజం చెప్పిన పాపాన పోలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అత్యంత పకడ్బందీగా డీఎస్సీ పోటీ పరీక్ష నిర్వహిస్తే పదేపదే సత్యదూరమైన ఆరోపణలు చేయడం ఆ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్సీపై వైసీపీ వైఖరిని ఆయన తీవ్రంగా ఎండగట్టారు. అక్రమాలు జరిగాయని నిరూపించదగ్గ స్పష్టమైన ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని నారా లోకేష్ చేసిన సవాలును జగన్ ఎందుకు స్వీకరించలేదని నిలదీశారు. బహుశా నిజం చెబితే జగన్ తల వేయి ముక్కలు అవుతుందేమో..! అన్న శాపం ఏమైనా ఉందేమోనని ఎద్దేవా చేశారు. జగన్‌ది ఒక బూర్జువా మనస్తత్వమని కాలవ ఆరోపించారు. ఆయనకు పేదల పట్ల వ్యతిరేకత, చిన్నచూపు, ఏహ్యభావం ఉన్నాయన్నారు. సర్కారు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగై పేదలు చదువుకుని తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకు ఇష్టం ఉండదన్నారు. అందుకే అడుగడుగునా జగన్ అతని పార్టీ నాయకులు డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 148 రోజుల్లోనే అత్యంత పకడ్బందీగా డీఎస్సీ నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయ పోస్టుల్లో నియమించిన ఘనత లోకేష్ బాబుకు దక్కుతుందన్నారు. అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షల నిర్వహణ, నియామకాలు జరిగాయని పేర్కొన్నారు. వాస్తవానికి జాతీయస్థాయిలో జరిగే జేఈఈ లాంటి పరీక్షల నిర్వహణలో అనుసరించిన అత్యుత్తమ ప్రమాణాలు డీఎస్సీలో కూడా పాటించడం జరిగిందన్నారు. డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీ దుర్మార్గ ధోరణికి నిదర్శనమన్నారు. వైసీపీ చేస్తున్న ఆరోపణలు ఉపాధ్యాయ వృత్తితో కొలువుదీరిన అత్యంత ప్రతిభావంతులను అవమానించడమే అవుతుందన్నారు. వారి మేధస్సును పరిహసించడం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్ ఏనాడూ ఒక ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకుండా పేద విద్యను అపహాస్యం చేశారని ఆరోపించారు. 23 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ఆయన, 2024 ఎన్నికల ముందు ఉత్తుత్తి నోటిఫికేషన్ ఇచ్చి మిన్నకుండిపోయారని విమర్శించారు. నిరుపేదలు ఎక్కువగా చదువుకుంటున్న ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, మౌలిక వసతులు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్‌కు భరోసా : ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని, సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. 45 రోజుల పాటు నిర్వహిస్తున్న "ఇంటింటికి తెలుగుదేశం" ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం బుక్కపట్నం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితోపాటు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... రెండేళ్ల కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చారని తెలిపారు. అదే స్ఫూర్తితో పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తన నాయకత్వంలో ఇప్పటికే రూ.2,202.07 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. అదేవిధంగా, సత్యసాయి బాబా ప్రత్యేక ఆశీస్సులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో పుట్టపర్తికి రూ.15,803 కోట్లతో డిఫెన్స్ సిటీ - ఏఎంసీఏ 5వ తరం యుద్ధ విమానాల తయారీ కేంద్రం, ఆమడగూరులో రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కానుండటంతో పాటు మొత్తం రూ.67,103 కోట్ల విలువైన ప్రత్యేక అభివృద్ధి పనులు ఈ ప్రాంతానికి లభించాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి పుట్టపర్తి ప్రాంత ఆర్థికాభివృద్ధికి కొత్త దిశను చూపనున్నాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లను కృష్ణాజలాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమన్నారు.

# మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధమా..? : ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం (చైతన్యరథం): మెగా డీఎస్సీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సవాల్ విసిరారు. అనంతపురంలో మంగళవారం రోజు మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాల మీద ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కేవలం 150 రోజుల్లో అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ పూర్తి చేశారని.. 16347 పోస్టులు భర్తీ చేశారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి రికార్డు టైంలో దీనిని పూర్తి చేశామన్నారు. అయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేని వైసిపి ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తాము ఇంటింటికి వెళ్లి వివరిస్తుంటే ప్రజలను డైవర్ట్ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రజలను స్పందనను చూసి వైసిపి నాయకులు ఓర్వలేకపోతున్నారని ఎమ్మెల్యే విమర్శలు చేశారు. మెగా డీఎస్సీ పై బహిరంగ చర్చకు సిద్ధమని ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారని.. అయితే ఇప్పటివరకు వైసీపీ నాయకులు చర్చకు రాకుండా రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు చేతనైతే ఆరోపణలు నిరూపించాలని లేకపోతే కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ఇప్పటి వరకు నాలుగు మెగా డీఎస్సీలు నిర్వహించారని ఒక్కసారి కూడా అవినీతి ఆరోపణ లేకుండా పూర్తి చేశారన్నారు. అదే బాటలోని మంత్రి నారా లోకేష్ కూడా అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించారని దగ్గుపాటి అన్నారు. డీఎస్సీ ని ఆపటానికి 238 కేసులు వైసీపీ నాయకులు వేసినప్పటికీ వాటిని సమర్థవంతంగా మంత్రి నారా లోకేష్ ఎదుర్కొన్నారన్నారు. పేపర్ లీకేజీ అయిందని స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని ఇలా ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాటిలో ఏ ఒక్క దానికి కూడా వైసీపీ నాయకుల వద్ద ఆధారాలు లేవన్నారు. అలాంటి ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని దగ్గుపాటి సూచించారు. వైసిపి హయాంలో గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేస్తే అందులో 150 మంది నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైయస్ హయాంలో డీఎస్సీ నిర్వహిస్తే ఆరోజు కాంగ్రెస్ నేతల పిల్లలకి ఉద్యోగాలు వచ్చాయన్నారు. వైసీపీ హయాంలో జరిగిన సచివాలయ ఉద్యోగాల నియామకాల్లో కూడా అనేక అక్రమాలు జరిగాయన్నారు.

# గత ప్రభుత్వ పాపాలు ప్రజల్ని వెంటాడుతున్నాయి

●రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు నేటికీ ప్రజలను వెంటాడుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీలో కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, గ్రామస్తులు, తల్లికి వందనం పథకం వర్తించిన విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పల్లికి వందనం పథకం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి చిన్నారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లా రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కనగానపల్లి మండలంతో పాటు దాదులూరు పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి చేశారన్నది వివరించారు. మరోవైపు చదువుకునే పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లోనూ తల్లికి వందనం పథకం గురించి ఆరా తీశారు. మీకు పథకం వచ్చిందా.. ఎంతమంది పిల్లలు ఉన్నారు.. ఎంతమందికి వచ్చిందన్నది ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. ఈ పథకంపై మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. తల్లికి వందనం వర్తింపజేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సునీతకు చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రామస్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించమని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. అయితే గ్రామంలో ఎక్కువ మంది తమకు గత ప్రభుత్వాలలో ఇల్లు కేటాయించినప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా అవి నేటికీ రాలేదన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి వివిధ రకాల సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వెంటనే హౌసింగ్ అధికారులతో మాట్లాడారు. సాంకేతికంగా ఉన్న సమస్యలను వారు వివరించారు. వెంటనే వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. అవసరమైతే హౌసింగ్ ఎండి, మంత్రి వద్దకు కూడా ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ...** గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు కారణంగా ప్రజలు నేటికీ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని.. ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు వాటన్నింటినీ సరిచేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలోనూ మేము చేసిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి ఇంటిలోనూ తమకు సంక్షేమ పథకాలు అందాయన్న సంతృప్తి కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తాము ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామానికి చెందిన బోయ కేశన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.

# విద్యార్థులకు ప్రేమతో సైకిళ్ళు అందించిన ఎమ్మెల్యే అమిలినేని

విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి చదువులకు ఆటంకం కలగకుండా విద్యను కొనసాగించేందుకు వీలుగా ఉంటుందని ప్రేమతో ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. నేడు శెట్టూరు మండలం ములకలేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే 9, 10 తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, పార్టీ పరిశీలకులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, వాల్మీకి కార్పొరేషన్ వైస్ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ఎమ్ ఈ ఓ లు శ్రీధర్, వాణిదేవి తహశీల్దార్ ఈశ్వరమ్మ, స్థానిక నాయకులు పాల్గొని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.

# బాలయ్య త్వరగా కోలుకోవాలని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి (చైతన్యరథం): హిందూపురం నియోజకవర్గ శాసనసభ్యులు, పద్మశ్రీ నందమూరి బాలకృష్ణ షూటింగ్ సందర్భంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ హిందూపురం నుంచి కదిరి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టిన హిందూపురం టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చేరుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్వామివారికి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలకృష్ణ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోనూ, సినీ షూటింగ్లలోనూ అదే ఉత్సాహంతో పాల్గొనాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, హిందూపురం పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, బాలకృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలయ్య బాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన
# జయకుమార్ గుంటుపల్లి

**రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు కృషి చేయాలని సీఎం సూచన**

**యూరప్ రావాల్సిందిగా ముఖ్యమంత్రికి జయకుమార్ ఆహ్వానం**

**అమరావతి (చైతన్యరథం):** యూరప్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన ప్రముఖ ప్రవాస భారతీయుడు జయకుమార్ గుంటుపల్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యూరప్‌లో పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక భాగస్వామ్యాలు, సాంకేతిక సహకారం, వాణిజ్య సంబంధాల బలోపేతం ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. మీ స్ఫూర్తితో రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు



శక్తివంచన లేకుండా పని చేస్తానని జయ కుమార్ చెప్పారు. యూరప్ పర్యటనకు రావాల్సిందిగా సీఎంని ఆయన ఆహ్వానించారు.

## 'సిలికానాంధ్ర' రజతోత్సవ వేడుకల్లో
# భారతీయ సంగీత దిగ్గజాలు

**కాలిఫోర్నియా:** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం ఓక్లాండ్ అరెనా వేదికగా 'సిలికానాంధ్ర' సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సిలికాన్ ఆంధ్రా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్' (రజతోత్సవాలు) ఈ నెల 31, వచ్చే నెల 1 తేదీల్లో అత్యంత వైభవంగా జరగనున్నాయి. 25 ఏళ్ల సాంస్కృతిక ప్రయాణాన్ని పురస్కరించుకుని సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను చాటిచెప్పేలా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భారతదేశం నుంచి ప్రఖ్యాత సంగీత దిగ్గజాలు వచ్చి తమ ప్రదర్శనలతో సంగీత ప్రియులను అలరించనున్నారు.

**డాక్టర్ త్రిచి శంకరన్:** అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన విద్వాంసులు, సంగీత కళానిధి డాక్టర్ త్రిచి శంకరన్ తన అద్భుతమైన ప్రదర్శనతో సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేయనున్నారు.

**విద్వాన్ కేఎన్ శశికిరణ్:** ప్రఖ్యాత కర్ణాటక గాయకుడు, కంపోజర్, ఆర్ట్స్ ఎంటర్‌ప్రెన్యూర్ విద్వాన్ కేఎన్ శశికిరణ్ సంప్రదాయానికి నూతనత్వాన్ని జోడిస్తూ కర్ణాటక సంగీత వైభవాన్ని చాటిచెప్పనున్నారు.

**విద్వాన్ పత్రి సతీష్‌కుమార్:** లెజెండరీ, మృదంగ నాదమణి, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత విద్వాన్ పత్రి సతీష్ కుమార్ తన లయలతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు.

**కళైమామణి తిరువారూర్ వైద్యనాథన్:** కర్ణాటక సంగీత దిగ్గజం, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత 'కళైమామణి' తిరువారూర్ వైద్యనాథన్ తరాలను దాటి నిలిచే తన లయ ప్రదర్శనతో అలరించనున్నారు.

**విదుషి సుధా రఘునాథన్:** ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విదుషి సుధా రఘునాథన్ తన మధురమైన గాత్రంతో వేదికను కనువిందు చేయనున్నారు.







మరోవైపు ఈ చారిత్రాత్మక వేడుకలో ఒకేరోజు ఏకంగా మూడు అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించేలా 'హ్యాట్రిక్' ప్రయత్నం చేపట్టనున్నారు.

**సంగీతామృతవర్షిణి:** సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసేలా గిన్నిస్ రికార్డు సాధించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు.

**లయామృతవర్షిణి:** లయ విన్యాసాలతో ఉత్సాహాన్ని నింపుతూ మరో గిన్నిస్ రికార్డు కోసం అధికారిక ప్రదర్శన నిర్వహించనున్నారు.

**శతక శంఖారావం:** తరాలను ఉత్సాహపరిచే కాలాతీత పద్యాల ప్రదర్శనతో మూడో గిన్నిస్ రికార్డు సాధనకు సన్నాహాలు చేశారు.

సంగీత, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్తూ తెలుగు కీర్తిని విశ్వవ్యాప్తం చేసే ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హ్యాట్రిక్ వేడుకల్లో అభిమానులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

# బైక్ టు బీఎండబ్ల్యు

**మధుర నుంచి న్యూయార్క్‌కు ఓ ఎన్ఆర్ఐ 'స్ఫూర్తి' ప్రయాణం**

**అమ్మ త్యాగాలు, అప్పుల కష్టాలు దాటి అమెరికాలో ఉన్నత శిఖరాలకు**

**సోషల్ మీడియాలో వైరల్‌గా టెకీ అమిత్ కశ్యప్ సక్సెస్ స్టోరీ**



**'అనుకున్న స్థాయికి చేరుకుంటే వచ్చే ఆనందం, తృప్తి మాటల్లో చెప్పలేనిది. ఆ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలు, సవాళ్లు, కష్టాలను దాటుకుని సాధించే విజయం వెనుక కన్నపేగు త్యాగాలు ఎన్నో ఉంటాయి.." ఇదే సందేశాన్ని వివరిస్తూ ఒక ప్రవాస భారతీయుడు ఇన్‌స్టాలో పంచుకున్న భావోద్వేగ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. వేలాది మంది యువతలో స్ఫూర్తి నింపుతోంది.**

**టెక్సాస్/డల్లాస్:**

"ఒకప్పుడు డబ్బులు ఆదా చేసేందుకు మా అమ్మ మట్టి పొయ్యి మీద కట్టెలతో వంట చేసేది... ఆ పొగ వల్ల ఆమె పడిన బాధ నాకింకా గుర్తుంది. నాన్న ఎన్నో అప్పులు చేసి నన్ను మంచి స్కూల్లో చదివించారు. వారలా కష్టపడటం చూసి ఎలాగైనా మా కుటుంబ పరిస్థితిని మార్చాలని చిన్ననాడే గట్టిగా అనుకున్నాను." ఉత్తరప్రదేశ్‌లోని మధురకు చెందిన టెక్ నిపుణుడు, ప్రస్తుతం టెక్సాస్‌లోని డల్లాస్‌లో స్థిరపడిన అమిత్ కశ్యప్ పంచుకున్న భావోద్వేగ మాటలివి. తన తల్లిదండ్రులు చేసిన త్యాగాలకు ప్రతీకగా అమెరికాలో ఒక విలాసవంతమైన ఇల్లు (ఐలాండ్ హోమ్), బీఎండబ్ల్యు ఎక్స్–7 (BMW X7) లగ్జరీ కారును వారికి కానుకగా ఇచ్చి తన 'అమెరికన్ డ్రీమ్'ను సాకారం చేసుకున్నారు.

అమెరికాలో తాను సాధించిన విజయానికి కారణమైన తల్లిదండ్రులను ఇటీవల ఆయన అమెరికాకు ఆహ్వానించారు. ఇది వారి తొలి అంతర్జాతీయ ప్రయాణం. ఈ సందర్భంగా లాస్ వేగాస్, న్యూయార్క్‌ల్లోని ప్రసిద్ధ ప్రాంతాలను వారికి చూపించారు. న్యూయార్క్‌లోని అత్యంత ఎత్తైన 'వన్



వరల్డ్ ట్రేడ్ సెంటర్' భవనంలోని 104వ అంతస్తు నుంచి నగరం అందాలను, ఎత్తైన స్కైలైన్‌ను తన తల్లిదండ్రులు చూసి పసిపిల్లల్లా మురిసిపోయారని ఆయన తెలిపారు. పశ్చిమ అర్ధగోళంలోనే అత్యంత ఎత్తైన ఆ భవనం నుంచి వారు ఆశ్చర్యంగా చూస్తున్న క్షణాలను అమిత్ తన వీడియోలో



బంధించారు.

తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ.. "సొంత ఖర్చులు తగ్గించుకుని, క్రమశిక్షణతో రూపాయి రూపాయి కూడబెట్టి నా స్కూల్, ఇంజనీరింగ్ ఫీజులు కట్టారు. ఆ రోజుల్లో వారు పడిన కష్టం నా కళ్లముందే ఉంది. ఈ రోజు అమెరికా రోడ్లపై నా పక్కన అమ్మనాన్నలను కూర్చోబెట్టుకుని బీఎండబ్ల్యు కారు డ్రైవ్ చేస్తుంటే కలిగిన సంతృప్తి మాటల్లో చెప్పలేనిది" అని అమిత్ వెల్లడించారు.

ఓర్పు, కఠిన శ్రమ, నిలకడ ఉంటే విజయం ఖాయమని అమిత్ నిరూపించాడంటూ నెటిజన్లు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, వారికి తగిన గౌరవాన్ని అందించిన అమిత్ కశ్యప్ ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కామెంట్లు చేస్తున్నారు.



## మోదీ సెల్ఫీ వీడియో తొలగింపు.. మెటా క్షమాపణ

**- సాంకేతిక లోపమే కారణమని వివరణ**

విద్యార్థి నిరసనలను ఉద్దేశించి తన ఫేస్‌బుక్ ఖాతాలో ప్రధాని నరేంద్రమోదీ పోస్టు చేసిన సెల్ఫీ వీడియోను తొలగించడం పై సోషల్ మీడియా దిగ్గజం మెటా క్షమాపణలు చెప్పింది. సాంకేతిక సమస్య కారణంగా తమ ప్లాట్‌ఫామ్ వేదికగా అది కొద్దిసేపు కనిపించలేదని వెల్లడించింది. దీనివెనక ఎలాంటి ఉద్దేశపూర్వక నియంత్రణ చర్యలు లేవని వివరణ ఇచ్చింది. ఆ వీడియోను తొలగించడం ఉద్దేశపూర్వకంగా జరగలేదని, సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగిందని మెటా స్పష్టం చేసింది. కాసేపటి తర్వాత వీడియోను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ప్రధాని మోదీ వీడియో విషయంలో పొరపాటు జరిగింది. సమస్యను గుర్తించిన వెంటనే దాన్ని పునరుద్ధరించాం. దీనికి చింతిస్తున్నాం.. అని మెటా ప్రతినిధి పేర్కొన్నారు. ప్రధాని వీడియో కనిపించకుండా పోయిన తర్వాత కాసేపు.. 'చట్టపరమైన అభ్యర్థన మేరకు పరిమితం అయింది' అనే సందేశం కనిపించింది. అయితే, అది కూడా సాంకేతిక లోపం వల్లే జరిగిందని మెటా వివరణ ఇచ్చింది. ప్రస్తుతం వీడియోను పూర్తిగా పునరుద్ధరించామని, వినియోగ దారులు యథావిధిగా వీక్షించవచ్చని సంస్థ తెలిపింది.

కాగా, ఆ వీడియోలో యువతను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడారు. ముఖ్యంగా నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై తమ ప్రభుత్వ వైఖరిని వివరించారు. ఆ వీడియో అకస్మాత్తుగా కనిపించ కుండా పోవడం సోషల్ మీడియాలో చర్చనీయాంశ మైంది. వీడియోను తొలగించడంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. మెటాకు ఐటీ మంత్రిత్వ శాఖ సమన్లు జారీ చేసింది. తాజాగా ఆ వీడియో తొలగింపుపై మెటా వివరణ ఇచ్చింది.

## విద్యార్థులపై 'నీట్' కేసుల ఉపసంహరణ



నీట్ యూజీ పరీక్షల వ్యవహారంలో ఆందోళనలు చేపట్టిన విద్యార్థులు, నిరసనకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ ఊరట లభించింది. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని అసోం, బీహార్ ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం కూడా త్వరలోనే ఇదే బాటలో నడవనుందని సమాచా రం. ఈఅంశంపై కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ప్రతి నిధులతో చర్చించిన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు స్పష్ట మైన హామీ ఇచ్చారు.అసోం, బీహార్ తరహాలోనే రాజ స్థాన్‌లోనూ విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని తెలిపినట్లు సీజేపీ అధి కార ప్రతినిధి సౌరవ్ దాస్ వెల్లడించారు. మరోవైపు విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థలో సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని అసోం హోంశాఖ ప్రత్యేక ఉత్తర్వు లు జారీ చేసింది. జులై 26 సాయంత్రం 6 గంటల వరకు నమోదైన 5కేసుల్లో అరెస్టైన 13మందిని త్వరి తగతిన సమీక్షించి విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.అంతేకాకుండా నిరసనల్లో పాల్గొన్న అభ్యర్థులు లేదా విద్యార్థులపై భవిష్యత్తులో ఎలాంటి చట్టపరమైన చర్యలు ఉండబోవని అసోం హోమ్ అండ్ పొలిటికల్ డిపార్ట్‌మెంట్ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రభుత్వాల ఈ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యాంటీ-పేపర్ లీక్ బిల్లు.. ప్రధాని మోదీ చిత్తశుద్ధికి నిదర్శనం

**- లోక్‌సభలో కేంద్రమంత్రి జితేంద్రసింగ్**

విద్యార్థులు, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి పేపర్ లీక్ నిరోధక బిల్లు నిదర్శనమని కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ బిల్లు భారత పార్లమెంటు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ ప్రారంభించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ పలు సందర్భాల్లో పేపర్ లీక్ ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇవి క్రమంగా వ్యవస్థాగత నేరాలుగా మారాయని, వీటిని అరికట్టేందుకే చట్టంలో మార్పులు చేస్తున్నామని సభకు వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయి. కాంగ్రెస్ హయాంలోనూ ఇవి చోటుచేసుకున్నాయి. 2009, 2011లో ఎన్నో పేపర్లు లీకయ్యాయి. 2012లో ఎయిమ్స్ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయ్యింది. యూపీ, తమిళనాడుల్లోనూ ఈ ఘటనలు



చోటుచేసుకున్నాయి. ఎన్నో ప్రవేశ, ఉద్యోగ నియామక పరీక్షలు లీక్ అవుతున్నాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లోనూ ప్రయత్నాలు జరిగాయి. అయితే, అవి ఎందుకు పూర్తి కాలేదో నాటి పాలకులే సమాధానం చెప్పాలి. క్రమంగా ఇవి వ్యవస్థాగత నేరాలుగా మారాయి. ఇటీవల నీట్ పేపర్ లీక్ విషయం తెలియగానే ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రస్తుతం తీసుకొచ్చిన బిల్లు ఎంతో ఉపయోగకరం. నిందితులను కఠినంగా శిక్షించేందుకు బిల్లులో నిబంధనలు రూపొందించాం. దోషులకు శిక్షలను పదేళ్లకు పెంచాం. లీకేజీ గ్యాంగ్ కు జరిమానాను రూ.కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచాం. కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. కానీ ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పైపై మెరుగుల కోసమే ఈ బిల్లును తీసుకొస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశాయి.

# మైనర్లు, నేరాభియోగాలు లేనివారిని.. వెంటనే విడుదల చేయాలి

**- నీట్ అరెస్టులపై సుప్రీంకోర్టు ఆదేశాలు**

నీట్ వ్యతిరేక ఆందోళనల సమయంలో చోటుచేసుకున్న విద్యార్థుల అరెస్టుల వ్యవహారంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుల్లో అరెస్టయిన వారిలో మైనర్లు, నేరాభియోగాలు లేనివారిని వెంటనే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఇక, నిరసనల సమయంలో పోలీసుల చర్యలకు సంబంధించి వస్తోన్న ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరగాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల వ్యవస్థలో అక్రమాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసనలకు దిగిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయటంతో పాటు, బాష్పవాయువు గోళాలను, పెల్లెట్ లను ప్రయోగించారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఆందోళనకారుల అరెస్టులపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. 18 ఏళ్ల లోపు విద్యార్థులు, నేర చరిత్ర లేని వారిని విడుదల చేయాలని ధర్మాసనం ఆదేశించింది. నిరసనలకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్ లపై ఢిల్లీ ప్రభుత్వం దర్యాప్తు కొనసాగించవచ్చని ధర్మాసనం తెలిపింది. విద్యార్థుల పై ఎలాంటి తక్షణ, కఠిన చర్యలు తీసుకోవద్దని సూచించింది. అయితే, నేరాభియోగాలున్న ఆందోళనకారులకు ఈ ఉత్తర్వులు వర్తించవని స్పష్టం చేసింది.

### దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ..

విద్యార్థుల నిరసనల సమయంలో పోలీసులపై అనేక ఆరోపణలు వచ్చాయి. పోలీసుల చర్యల కారణంగా మహిళలు, న్యాయవాదులు, మీడియా వ్యక్తులు గాయపడినట్లు కథనాలు వస్తున్నాయి. ఈ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు ఎందుకు. చేయకూడదు? దేశవ్యాప్తంగా శాంతియుత నిరసనల నిర్వహణ, పోలీసుల చర్యలకు సంబంధించి ఏకరూప మార్గదర్శకాలు రూపొందించాలి. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే.. వారిని విచారించి శిక్షించాలని ధర్మాసనం వెల్లడించింది.

ఇక, 250 మంది పోలీసులపై ఆందోళనకారులు దాడి చేసినట్లు వచ్చిన నివేదికలపైనా దర్యాప్తు జరగాలని సుప్రీంకోర్టు



అభిప్రాయపడింది. ఈ దాడులు చేసింది విద్యార్థులా లేదా నేరగాళ్ల అన్నది తేల్చాలని పేర్కొంది.

ఈ అంశాలపై స్వతంత్ర, పారదర్శక దర్యాప్తునకు కమిటీ ఏర్పాటు చేస్తామని న్యాయస్థానం వెల్లడించింది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. విద్యార్థుల ఆందోళనలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌లు, ఇతర వివరాలను భద్రపర్చాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ డిజిటల్ డేటాను పబ్లిక్ డొమైన్ లోకి తీసుకురావదొద్దని స్పష్టం చేసింది.

# చార్‌ధామ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్

భారీ వర్షాల కారణంగా చార్‌ధామ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఉత్తరాఖండ్‌లో ఎడతెరిపి లేని భారీ వర్షాలు, వరుసగా విరిగిపడుతున్న కొండచరియల కారణంగా చార్‌ధామ్ యాత్రకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మంగళ, బుధవారం చార్‌ధామ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పలు ప్రాంతాల్లో యాత్రా మార్గాలు దెబ్బతినడంతో పాటు రహదారులపై భారీగా రాళ్లు, మట్టి పేరుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలించిన తర్వాత, రహదారులను శుభ్రపరిచి సురక్షితమని నిర్ధారించిన అనంతరం యాత్రను తిరిగి ప్రారంభిస్తామని గర్వాల్ డివిజనల్ కమిషనర్ వెల్లడించారు.

ముంకటియా ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో కేదార్‌నాథ్ హైవే పూర్తిగా మూసివేశారు. రహదారిపై పడిన భారీ శిలలు, రాళ్లు, మట్టిని తొలగించేందుకు యుద్ధప్రాతిపదికన భారీ యంత్రాలతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లా యంత్రాంగం యాత్రికుల భద్రత కోసం అన్ని అవసరమైన చర్యలు చేపట్టగా, యాత్ర నియంత్రణ కేంద్రం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. సెక్టార్ అధికారులు, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు సమన్వయంతో పనిచేస్తూ యాత్రికులకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తున్నాయి. అధికారులు అనుమతి ఇచ్చే వరకూ.. ఎవరూ యాత్రకు బయలుదేరవద్దని, అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని యాత్రికులకు సూచించారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, రహదారులను పునరుద్ధరించిన తర్వాత యాత్రను తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు. అప్పటి వరకు యాత్రకు బయలుదేరే భక్తులు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు.



చైతన్యరథం

# పీఓకేలో పాక్ ఆర్మీ కాల్పులు: 20 మంది మృతి




పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో జరిగిన మొదటి విడత ఎన్నికలు రక్తసిక్తంగా మారాయి. ఎన్నికల వేళ ఆందోళనకారులపై పాక్ ఆర్మీ జరిపిన కాల్పుల్లో 20 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. పీవోకేలో గత కొద్ది రోజులుగా నిరసనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ అక్కడి శాసనసభకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మొదటి దశ ఎన్నికల్లో మారణహోమం జరిగింది.

పీవోకేలో గత కొంతకాలంగా నిరసనలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. పీవోకే శాసనసభలో పాకిస్థాన్‌లో నివసించే శరణార్థుల కోసం కేటాయించిన 12 రిజర్వ్ సీట్ల రద్దు చేయాలనే డిమాండ్‌తో పాటు భారీగా పెరిగిన విద్యుత్ ధరలు, ద్రవ్యోల్బణంతో పాటు అక్కడి ఆర్మీ అరాచకాలగకు విసిగిపోయిన ప్రజలు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. దశాబ్దాలుగా పాకిస్థాన్ తమ ప్రాంతాన్ని అభివృద్ధి విషయంలో పూర్తిగా విస్మరిస్తోందని, స్థానిక వనరులను దోచుకుంటూ ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు.

ఈ నేపథ్యంలోనే జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. అయితే ఈ ఆందోళనలను ఏమాత్రం పట్టించుకోని అక్కడి ప్రభుత్వం అక్కడి అసెంబ్లీ స్థానాలకు ముడు దశలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమైన తొలిదశ ఎన్నికలు తీవ్ర హింసాత్మకంగా మారాయి. ఎన్నికలు వద్దంటూ మంగళవారం రావలకోట్‌లో నిరసన చేస్తున్న ఆందోళనకారులపై పాకిస్తాన్ రేంజర్లు విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 20 మంది మరణించారు. అలాగే పదుల సంఖ్యలో జనాలు గాయపడ్డారు. గాయపడ్డవారిలో 30 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో రోడ్లపై మృతదేహాలు పడి ఉండగా, గాయపడిన వారిని స్థానికులు తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పీవోకే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అఖీల్ భాయ్ విడుదల చేసిన వీడియోలో.. 'రావలకోట్ మొత్తం మృతదేహాలతో నిండిపోయింది. గాయపడిన వారి సంఖ్య కూడా భారీగా ఉంది. అంతర్జాతీయ మీడియా, మానవ హక్కుల సంస్థలు వెంటనే స్పందించి మాకు అండగా నిలవాలి. నేను తృటిలో ప్రాణాలతో బయటపడ్డా.' అని తెలియచేశారు.

# జపాన్‌లో భారీ భూకంపం




జపాన్‌లో మంగళవారం సంభవించిన భారీ భూకంపం కారణంగా పలువురు మృతి చెందారు. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 7.1గా నమోదైంది. జపాన్‌ను మంగళవారం భారీ భూకంపం కుదిపేసింది. జపాన్‌లోని దక్షిణ కుమామోటోలో మంగళవారం 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) తెలిపింది. భూకంపం తర్వాత సముద్రంలో 3.28 అడుగుల ఎత్తైన అలలు వచ్చే అవకాశం ఉందంటూ జేఎంఏ సునామీ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

మరోవైపు, దక్షిణ క్యుషు ద్వీపంలోని కుమామోటోలో భూకంప ప్రభావంతో ఒక భారీ మాల్ కుప్పకూలి 25 నుంచి 30 మంది వరకు గల్లంతయ్యారు. వీరిలో పలువురు మృతి చెందిఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాగసాకి, కగోషిమా, ఫుక్వోకా, సాగా, ఓయిటా, మియాజాకి ప్రిఫెక్చర్‌లకు జపాన్ ప్రభుత్వం అత్యవసర భూకంప హెచ్చరికలను జారీ చేసింది. భూకంపం కారణంగా తమ హై-స్పీడ్ రైళ్లతో సహా పలు సర్వీసులను నిలిపివేసినట్లు రైల్ ఆపరేటర్ జేఆర్ క్యుషు తెలిపింది. అలాగే భూకంపం వల్ల సెండై, జెన్‌కై అణు విద్యుత్ కేంద్రాలకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని క్యుషు ఎలక్ట్రిక్ పవర్ వెల్లడించింది. కాగా, భారీ భూకంపంతో ఒక్కసారిగా ఇళ్లన్నీ కదిలిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పలువురు ఇళ్ల నుంచి పరుగులు తీశారు.

ప్రపంచంలోనే అత్యధికంగా భూకంపాలు సంభవించే దేశాల్లో జపాన్ ఒకటి. ఇక్కడ సగటున ప్రతి ఐదు నిమిషాలకు ఓ భూ ప్రకంపన సంభవిస్తుంటుంది. జపాన్ దేశం రింగ్ ఆఫ్ ఫైర్ వెంబడి ఉండటంతో ఇక్కడ తరచుగా భూకంపాలు వస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా 6.0 లేదా అంతకంటే ఎక్కువ తీవ్రతతో సంభవించే భూకంపాల్లో సుమారు 20 శాతం ఈ దేశంలోనే నమోదవుతుంటాయి.

### చైనాలో 5.8 తీవ్రతతో భూకంపం..

చైనాలోనూ 5.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. మంగళవారం ఉదయం కేవలం 18 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించాయి. వీటి తీవ్రతలు 5.7.. 5.8గా నమోదయ్యాయి. భూకంప కేంద్రం ఉపరితలం నుంచి ఇవి 10 కిలోమీటర్ల లోతులో ఉంది. భూమి కంపించడంతో కొండల నుంచి భారీగా దుమ్ము ఎగసిపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఏడేళ్లు నివసిస్తే గ్రీన్‌కార్డ్

## - అమెరికాలో డెమోక్రాటిక్ నేత ప్రతిపాదన

హెచ్-1బీ వీసా, గ్రీన్‌కార్డ్ విషయంలో రిపబ్లికన్, డెమోక్రటిక్ సభ్యులు అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్)లో భిన్నమైన ప్రతిపాదనలు చేస్తున్నారు. హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ఇటీవల రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్ బిల్లు ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా డెమోక్రటిక్ సెనెటర్ అలెక్స్ పాడిల్లా భిన్నమైన ప్రతిపాదనలు చేశారు. హెచ్-1బీ వీసాదారులు సహా అమెరికాలో 7 ఏళ్లుగా నివాసం ఉంటున్నవారు అక్కడ గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొనేలా వీలు కల్పించాలని ఆయన సూచించారు.

'ఇమిగ్రేషన్ యాక్ట్ ఆఫ్ 1929లో వలస నిబంధనల పునరుద్ధరణ' బిల్లును పాడిల్లా తీసుకువచ్చారు. వలసదారులే లక్ష్యంగా తీసుకువస్తోన్న కఠిన నిబంధనలకు కౌంటర్‌గా ఈ బిల్లులో పలు ప్రతిపాదనలు చేశారు. అమెరికాలో ఏడు సంవత్సరాల పాటు నివసించినవారు శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ బిల్లు వీలుకల్పిస్తుంది. అయితే వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. "కష్టపడి పనిచేసే వలసదారుల పట్ల ట్రంప్ ప్రభుత్వం చూపుతోన్న కఠినవైఖరికి వ్యతిరేకంగా గతంలో ఈ బిల్లు ప్రవేశపెట్టాను. వారే లక్ష్యంగా అధ్యక్షుడు చేస్తోన్న వ్యాఖ్యలు ఇక్కడే తమ జీవితాన్ని నిర్మించుకున్న కుటుంబాలను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేస్తోన్న లక్షలాది మంది దీర్ఘకాలిక నివాసితులను కాంగ్రెస్ విస్మరించకూడదు. మన వలస చట్టాలను సవరించి.. శాశ్వత నివాసం కోసం న్యాయపరమైన అవకాశాలను కల్పించడానికి ఇదే సరైన సమయమని పాడిల్లా పేర్కొన్నారు.




## సరైన దిశలోనే చర్చలు: ట్రంప్

ఇరాన్‌తో కొనసాగుతున్న దౌత్య చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశావహంగా స్పందించారు. అమెరికా, ఇరాన్ వరుసగా మూడో రోజూ పరస్పర దాడులను నిలిపివేయడంతో శాంతి చర్చల్లో పురోగతి సాధించే అవకాశాలు మెరుగుపడ్డాయని ఆయనపేర్కొన్నారు. సోమవారం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్‌తో మంచి స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. పురోగతి సాధించే మంచి అవకాశం ఉంది. మాకు ఓర్పు ఉంది. ఒకవేళ చర్చలు విఫలమైతే అమెరికా మళ్లీ కఠినమైన సైనిక చర్యలను పునఃప్రారంభించే అవకాశాన్ని కూడా తోసిపుచ్చలేమని ట్రంప్ పేర్కొన్నారు.ఇరాన్ అణుకార్యక్రమం, హార్ముజ్ జలసంధి భద్రత, ప్రాంతీయ స్థిరత్వం వంటి అంశాలపై ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. మధ్యవర్తి దేశాల సహకారంతో దౌత్య ప్రయత్నాలు కొనసాగు తున్నప్పటికీ, తుది ఒప్పందానికి చేరుకోవాలంటే ఇంకా పలు కీలక విభేదాలను పరిష్కరించాల్సి ఉందని సమా చారం. కాగా, మూడు రోజులుగా ఇరు దేశాల మధ్య పరస్పర దాడులు జరగడం లేదు. అయినప్పటికీ ఇరాక్, జోర్డాన్, సౌదీ అరేబియా పరిసర ప్రాంతాల్లో డ్రోన్ దాడుల ఘటనలు నమోదవుతున్నాయి.

## సైబర్ నేరాలకు మరణశిక్ష

### మయన్మార్ కీలక నిర్ణయం



సైబర్ మోసాలను అరికట్టడానికి మయన్మార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాల కేసుల్లో దోషులుగా తేలిన వారికి మరణశిక్ష విధించేలా రూపొందించిన ఆన్‌లైన్ మోసాల నిరోధక బిల్లును ఆ దేశ చట్టసభ ఆమోదించింది. సైబర్ మోసాల కేంద్రాలలో పనిచేయాలంటూ బాధితులను నిర్బంధించినా.. హింసించినా కొత్త చట్టం కింద వారిపై చర్యలు తీసుకోనున్నట్లు పార్లమెంట్ స్పీకర్ ఆంగ్ లిన్ ద్వే వెల్లడించారు. నిందితులకు జీవిత ఖైదు విధిస్తామని.. సైబర్ నేరాల వల్ల ఇతరుల మరణానికి కారణమైన వారికి మరణ శిక్ష విధిస్తామన్నారు. కొందరు సైబర్ నేరగాళ్లు ఉద్యోగాల పేరుతో విదేశాల లోని విద్యార్థులను మయన్మార్‌కు రప్పిస్తున్నారని.. అనంతరం వారిని బెదిరించి సైబర్ నేరగాళ్లుగా మారుస్తున్నారని అనేక ఫిర్యాదులు అందాయని తెలిపింది.

సోషల్ మీడియా ప్రకటనలు చూసి.. సింగపూర్‌లో ఐటీ ఉద్యోగాల కోసం వెళ్లిన తెలుగు రాష్ట్రాల యువత అక్కడి సైబర్ ముఠాల వలలో చిక్కుకుపోయిన ఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. సింగపూర్‌కు తీసుకువెళ్తామని చెప్పి దాదాపు 100మంది తెలుగు విద్యార్థులను సైబర్ నేరగాళ్లు మయన్మార్‌కు తరలించారు. అనంతరం వారి పాస్‌పోర్టు, ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్న సైబర్ ముఠా వారిని నిర్బంధించింది. సైబర్ నేరాలు చేయాలని బలవంతపెట్టింది. ఈ విషయాన్ని బాధితులు ఫోన్లో తమ కుటుంబసభ్యులకు తెలియజేయడంతో.. వారు జులై 17న కేంద్ర విదేశాంగ శాఖకు ఆన్‌లైన్లో ఫిర్యాదు చేశారు. వారిని స్వదేశానికి తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## తుర్కియేకు ఎఫ్-35 యుద్ధ విమానాలు

### నెతన్యాహూ అభ్యంతరాలు తోసిపుచ్చిన ట్రంప్

తుర్కియేకి ఎఫ్-35 యుద్ధ విమానాల విక్రయంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యక్తపరిచిన అభ్యంతరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చారు. అమెరికా రక్షణసామగ్రి విక్రయాలను ఏ విదేశీ నాయకుడూ శాసించలేరని ఆయన తేల్చిచెప్పారు. సోమవారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో మాట్లాడుతూ, వాషింగ్టన్ రక్షణ రంగ విక్రయాలపై ఇజ్రాయెల్ జోక్యం చేసుకోవడాన్ని ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. 'మేము ఏది విక్రయించాలో ఎవరూ మాకు చెప్పలేరని స్పష్టం చేశారు. తుర్కియే ఒక అద్భుతమైన మిత్రదేశమని, సిరియాతో సహా ప్రాంతీయ వ్యవహారాలలో అంకారా పాత్ర ఎంతో కీలకమని ట్రంప్ ప్రశంసించారు. తుర్కియే, ఇజ్రాయెల్ మధ్య సత్సంబంధాలు లేనప్పటికీ, అమెరికా-తుర్కియే బంధం బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అధునాతన ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలను తుర్కియేకి అందించడం వల్ల మధ్యప్రాచ్యంలో అధికార సమీకరణాలు మారుతాయని, ఆ దేశానికి ఈ సాంకేతికత ఇస్తే ప్రాంతీయ అస్థిరత పెరుగుతుందని నెతన్యాహు ఇటీవల సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో హెచ్చరించిన విషయం తెలిసిందే. తుర్కియేకి దురాక్రమణ పూరిత ఆశయాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# నాడు తండ్రి.. నేడు తనయుడు




**కామన్‌వెల్త్ క్రీడల్లో విజయనగరం కుర్రాడికి రజతం**

ఢిల్లీ వేదికగా 2010లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో తండ్రి కాంస్య పతకంతో దేశ కీర్తిని పెంచితే.. సరిగ్గా 16 ఏళ్ల తర్వాత గ్లాస్గోలో అదే కామన్వెల్త్ వేదికపై తనయుడు రజత పతకంతో సంచలనం సృష్టించాడు. పురుషుల 79 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో ఏపీలోని విజయనగరం జిల్లాకు చెందిన 21 ఏళ్ల వల్లూరి అజయ్ బాబు రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

విజయనగరం జిల్లా కొండవెలగాడ గ్రామానికి చెందిన 21 ఏళ్ల అజయ్ మొత్తంగా 330 కిలోల (స్నాచ్ సెక్షన్లో 149 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ సెక్షన్లో 181 కిలోలు) బరువు ఎత్తాడు. ఫైనల్లో మలేసియాకు చెందిన హిదాయత్ మహమ్మద్ ఒక కేజీ అదనంగా ఎత్తి స్వర్ణాన్ని ఎగరేసుకుపోయాడు. ఇంగ్లాండ్‌కు చెందిన క్రిస్ ముర్రే (325 కేజీలు) కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. అజయ్ బాబు సాధించిన పతకంతో ఈ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో భారత్ ఖాతాలో 6 పతకాలు చేరినట్లయింది.

అజయ్ తండ్రి వల్లూరి శ్రీనివాస రావు కూడా వెయిట్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 56 కేజీల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించడంతో ఆయన గ్రామం పేరు నాడు అంతర్జాతీయ వేదికపై మారుమోగింది. నేడు ఆయన కుమారుడు సత్తా చాటడం విశేషం. తండ్రి అందించిన శిక్షణతో ముందుకు సాగిన అజయ్ బాబు.. తండ్రి సాధించిన పతకం కంటే ఒక అడుగు ముందుకేసి రజతం సాధించి తెలుగు నేల కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాడు.



## ఏడాది తరువాత టెస్టుల్లోకి జడేజా

**శ్రీలంక పర్యటనకు భారత జట్టు ప్రకటన**

శ్రీలంకతో వచ్చేనెలలో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు బీసీసీఐ మంగళవారం భారత జట్టును ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. ఈ టెస్టు సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నాడు. అలానే కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. బీసీసీఐ ప్రకటించిన జట్టులో టీమిండియా సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజాకు చోటుదక్కింది. దాదాపు ఏడాది తర్వాత జడేజా టెస్టుల్లో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన 33 ఏళ్ల ఆఫ్ స్పిన్నర్ సారాన్ష్ జైన్‌కు తొలిసారి భారత జట్టులో చోటు దక్కింది. మధ్యప్రదేశ్ తరపున 131 ఫస్ట్-క్లాస్ వికెట్లు సాధించిన జైన్, ఇటీవల శ్రీలంక 'ఏ' జట్టుపై ఇండియా 'ఏ' తరపున అద్భుత ప్రదర్శనలతో జట్టులో తన స్థానాన్ని పదిలపరుచుకున్నాడు.
అలానే జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్ లను ఎంపిక చేసినప్పటికీ సిరీస్ ప్రారంభమయ్యే సమయానికి ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ రెండో టెస్టుకు మాత్రమే అందుబాటులో ఉంటాడు. గాయాల కారణంగా నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణాలను సెలక్టర్లు పక్కనపెట్టారు.
రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు ఆగస్టు 15 నుంచి 19 మధ్య గాలే వేదికగా జరగనుంది. ఆగస్టు 23 నుంచి 27 వరకు జరిగే రెండో టెస్టుకు కొలంబో వేదిక కానుంది. ఈ సిరీస్‌కు ముందు భారత జట్టు ఆగస్టు 7వ తేదీ నుంచి కొలంబోలో నాలుగు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.

**శ్రీలంకతో టెస్టులకు భారత జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కెఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సరన్ష్ జైన్

## షర్మిల ధన్‌ఖడ్‌కు స్వర్ణం

**- కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్‌లో రెండు దశాబ్దాల నిరీక్షణకు తెర**

కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో దూసుకుపోతున్నారు. ఇప్పటికే పలు పతకాలు సాధించిన భారత్ అథ్లెట్లు తాజాగా మరికొన్ని మెడల్స్ సాధించారు. పారా అథ్లెట్ షర్మిల ధన్‌ఖడ్ స్వర్ణ పతకం సాధించి వయసనేది ఒక నంబర్ మాత్రమేనని నిరూపించారు. 40 ఏళ్ల వయసులో షాట్‌పుట్ ఎఫ్ 57 ఫైనల్లో 9.81 మీటర్ల త్రో వేశారు. దాంతో కామన్వెల్త్ పారా అథ్లెటిక్స్‌లో భారత రెండు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. పోలియో.. వరకట్న వేధింపులు.. ఆర్థిక సమస్యలు.. దాటుకొని షర్మిల చేసిన గెలుపు ప్రయాణం అందరికీ స్ఫూర్తిదాయకం.



ఐదో రోజు భారత అథ్లెట్లు ఏకంగా 6 పతకాలను (1 స్వర్ణం, 3 రజతాలు, 2 కాంస్యాలు) కొల్లగొట్టారు. దీంతో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 10కి చేరింది. ఐదో రోజు ఆటకు ప్రధాన ఆకర్షణగా మహిళల పారా అథ్లెటిక్స్ నిలిచింది. షాట్‌పుట్ ఎఫ్-57 విభాగంలో షర్మిలా ధన్‌ఖడ్ 9.81 మీటర్ల సీజన్ అద్భుత ప్రదర్శనతో పసిడి పతకాన్ని ముద్దాడింది. తద్వారా కామన్వెల్త్ గేమ్స్ పారా అథ్లెటిక్స్ విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన క్రీడాకారిణిగా షర్మిల చరిత్ర సృష్టించింది.

ఇదే ఈవెంట్‌లో నైజీరియాకు చెందిన యుచారియా డిస్‌క్వాలిఫై అవ్వడంతో, నాలుగో స్థానంలో నిలిచిన భారత అథ్లెట్ శిల్పా షైలాకు కాంస్యం దక్కింది. దీంతో ఈ గేమ్‌లో భారత్‌కు తొలిసారి ఒకే వేదికపై రెండు పతకాలు దక్కడం విశేషం.

మరోవైపు, పురుషుల హైజంప్‌లో జాతీయ రికార్డు హోల్డర్ సర్వేశ్ కుషారే కొత్త అధ్యాయం లిఖించాడు. 2.25 మీటర్ల ఎత్తును అధిగమించి, కామన్వెల్త్ గేమ్స్ హైజంప్‌లో రజతం సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. వీరితో పాటు జ్ఞానేశ్వరి యాదవ్, వల్లూరి అజయ్ బాబు రజత పతకాలు సాధించగా, వెయిట్‌లిఫ్టింగ్ సంచలనం బింద్యారాణి దేవి కాంస్య పతకాన్ని దేశానికి అందించింది.

ఇప్పటి వరకు కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ సాధించిన పతకాల వివరాలు:

**స్వర్ణపతకాలు:**

మీరాబాయి చాను, వెయిట్‌లిఫ్టింగ్ (మహిళల 48 కేజీలు)
షర్మిల ధన్‌ఖడ్, పారా అథ్లెటిక్స్ (మహిళల షాట్ పుట్ ఎఫ్-57)

**రజత పతకాలు:**

రిషికాంత సింగ్, వెయిట్‌లిఫ్టింగ్ (పురుషుల 60 కేజీలు), ముత్తుపాండి రాజా, వెయిట్‌లిఫ్టింగ్ (పురుషుల 65 కేజీలు), జ్ఞానేశ్వరి యాదవ్, వెయిట్‌లిఫ్టింగ్ (మహిళల 53 కేజీలు), వల్లూరి అజయ్ బాబు, వెయిట్‌లిఫ్టింగ్ (పురుషుల 79 కేజీలు), సర్వేశ్ కుషారే, అథ్లెటిక్స్ (పురుషుల హై జంప్)

**కాంస్య పతకాలు:**

ఝుందు కుమార్, పారా పవర్‌లిఫ్టింగ్ (పురుషుల హెవీవెయిట్), బింద్యారాణి దేవి, వెయిట్‌లిఫ్టింగ్ (మహిళల 58 కేజీలు), శిల్పా షైలా, పారా అథ్లెటిక్స్ (మహిళల షాట్ పుట్ ఎఫ్ 57)

## వరుసగా ఐదు మెయిడిన్లు.. ఐదు వికెట్లు

***- విండీస్ బౌలర్ గ్రీవ్స్ ప్రపంచ రికార్డు -***




ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా స్టేడియం వేదికగా పాకిస్థాన్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో విండీస్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్ అదిరిపోయే బౌలింగ్‌తో ప్రపంచ రికార్డును సృష్టించాడు. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో తన తొలి ఐదు ఓవర్లలో గ్రీవ్స్ 27 పరుగులు ఇచ్చి ఒక వికెట్ కూడా తీయలేదు. అయితే తన సెకండ్ స్పెల్‌లో మాత్రం అద్భుతం చేశాడు.
గ్రీవ్స్.. తన రెండో స్పెల్‌లో ఒక పరుగు కూడా ఇవ్వకుండా వరుసగా ఐదు ఓవర్లలో ఒక్కో వికెట్ చొప్పున మొత్తం ఐదు వికెట్లు పడగొట్టాడు. దీంతో వరుసగా ఐదు ఓవర్లు మెయిడిన్ చేసిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. 2016లో జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ నెలకొల్పిన వరుసగా నాలుగు వికెట్ల మెయిడిన్ల రికార్డును తాజాగా గ్రీవ్స్ అధిగమించాడు. అలానే టెస్టుల్లో గ్రీవ్స్‌కు ఇది తొలి ఐదు వికెట్ల ఘనత కావడం విశేషం.
ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మూడో రోజు పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 282 పరుగులకు ఆలౌటైంది. 244/4 స్కోరుతో ఉండగా తన రెండో స్పెల్‌ను ప్రారంభించిన జస్టిన్ గ్రీవ్స్.. పాక్ బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. తన వరుస ఐదు ఓవర్లలో షాన్ మసూద్ (109), ఆమీర్ జమాల్ (3), అలీ ఉస్మాన్ (0), మహ్మద్ రిజ్వాన్ (12), మహ్మద్ అబ్బాస్ (0)లను పెవిలియన్‌కు పంపాడు.

భారీ స్కోరు చేసేలా కనిపించిన పాక్.. గ్రీవ్స్ దెబ్బకు తక్కువ స్కోర్‌కే పరిమితమైంది. కరేబియన్ బౌలర్లలో కేమర్ రోచ్, షామర్ జోసెఫ్ చెరో రెండు వికెట్లు సాధించగా.. జేడెన్ సీల్స్ ఒక వికెట్ పడగొట్టాడు. ఇక మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ 126/7తో నిలిచి 155 పరుగుల ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో కేమర్ రోచ్(5బి), షామర్ జోసెఫ్(23) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులు చేసింది.

**టీమిండియా సహాయక కోచ్**

## డస్కాటే రాజీనామా

*టీమ్ ఇండియా సహాయక కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే తన పదవికి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ గడ్డపై భారత్ టీ20, వన్డే సిరీస్‌ను కోల్పోయిన సమయంలోనే డస్కాటె తన రాజీనామా గురించి బీసీసీఐకి తెలియజేసినట్లు సమాచారం. ఐపీఎల్ ఫ్రాంఛైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో డస్కాటె కోచింగ్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల కిందట డస్కాటె అసిస్టెంట్ కోచ్‌గా వచ్చాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు గంభీర్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఇతను ఫీల్డింగ్ కోచ్‌గా ఉండేవాడు. గంభీర్ టీమ్ ఇండియాకు వచ్చినప్పుడు తనతోపాటు డస్కాటేకు అవకాశం కల్పించాడు.*



చైతన్య రథం
సినిమా
బుధవారం 29 జూలై 2026 X



## చుక్కల్లో 'స్పైడర్ మ్యాన్' ప్రీమియం టిక్కెట్ రేట్లు

అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హాలీవుడ్ సూపర్ హీరో చిత్రం 'స్పైడర్ మ్యాన్..బ్రాండ్ న్యూ డే'. ఈ సినిమా జులై 30న భారత్‌లో విడుదల కానుంది. టామ్ హాలెండ్ మరోసారి పీటర్ పార్కర్‌గా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా.. టికెట్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా మెట్రో నగరాల్లో లగ్జరీ సీట్ల రేట్లకు డిమాండ్ బాగా పెరిగింది..

దేశవ్యాప్తంగా పలు నగరాలు, థియేటర్ల ఫార్మాట్లను బట్టి ఈ సినిమా టికెట్ ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ టికెట్ ధర రూ.200 నుంచి అందుబాటులో ఉన్నప్పటికీ.. లగ్జరీ, ప్రీమియం ఫార్మాట్లలో రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఢిల్లీలో టికెట్ ధరలు రూ.250 నుంచి మొదలై.. ప్రీమియం రిక్లైనర్ సీట్లు దాదాపు రూ.2,400 వరకు పలుకుతున్నాయి. ముంబయిలోనూ థియేటర్‌ను బట్టి సాధారణ, ప్రీమియం టికెట్ ధరల మధ్య భారీ తేడా ఉంది. ఇక బెంగళూరులో అయితే రూ.500 నుంచి ప్రారంభమై, లగ్జరీ ఫార్మాట్ రేట్లు రూ.3,700 దాటడం గమనార్హం.

కేవలం భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లోనూ ఈ సినిమాపై తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా 800 మిలియన్ డాలర్ల (సుమారు రూ.7,700 కోట్లు) భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే నిజమైతే.. ప్రపంచ సినీ చరిత్రలో అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన చిత్రాల జాబితాలో 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ దే' స్థానం దక్కించుకోవడం ఖాయం.

## ట్రోల్స్‌కు దూరంగా ఉందాం..




నచ్చని వాళ్ల గురించి ఆలోచిస్తూ మన సమయం, శక్తి వృథా చేసుకునేకంటే నచ్చే పనిచేసుకుంటూ వెళ్లిపోవడం మంచిదని అభిమానులకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సూచించారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఒక హీరోపై మరో హీరో అభిమానులు విమర్శలు చేయడం, వారి లోపాలను ఎత్తి చూపడం ఇటీవల కాలంలో విపరీత ధోరణికి దారి తీస్తోంది. మరీ ముఖ్యంగా మార్ఫింగ్ ఫొటోలు, మీమ్స్ ట్రోల్ చేయడం ఎక్కువైంది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్లో అల్లు అర్జున్ తన అభిమానులను కలిశారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈరోజు నేను ఇక్కడ ఉండటం చాలా గర్వంగా ఉంది. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మీలో ఆ ఉత్సాహాన్ని ఎప్పటికీ పోనీయకండి. నా అభిమానులకే కాదు, నన్ను ద్వేషించే వారికీ ఈ విషయం చెప్పాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా.. ఒకరిపై విమర్శలు చేయడం ఎప్పుడూ సరైనది కాదు. మనకు నచ్చని వాళ్ల కోసం మన డబ్బును ఖర్చు పెట్టం కదా! అలాగే, మనకు నచ్చని వాళ్ల కోసం మన సమయం, డబ్బు, శక్తి ఎందుకు ఖర్చు చేయాలి? సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌పై స్పందించడం కంటే.. ఆ సమయాన్ని మీ సొంత ఎదుగుదల కోసం ఉపయోగించుకోండి. ఎవరినీ ఎప్పుడూ ట్రోల్స్ చేయకండి. మీ టైమ్, ఎనర్జీ మీరు దేనికి వాడతారనేది ముఖ్యం అని అల్లు అర్జున్ అభిమానులకు సూచించారు. అర్జున్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతున్నాయి.

ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ 'రాకా'లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దీని తర్వాత లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాలో నటించనున్నారు.

## 31 నుంచి ఓటీటీలో 'రావు బహదూర్'




వైవిధ్యమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ తనలోని నటుడిని ఎప్పటికప్పుడు సరికొత్తగా తెరపై ఆవిష్కరిస్తుంటారు సత్యదేవ్. ఆయన కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం 'రావు బహదూర్. వెంకటేష్ మహా తెరకెక్కించారు. దీపా థామస్ కథానాయిక. జులై 3న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ విభిన్న కథా చిత్రంగా టాక్ తెచ్చుకుంది. ముఖ్యంగా ఇందులో సత్యదేవ్ పాత్ర, ఆయన నటన విమర్శకులతో పాటు, సినీ ప్రముఖులను సైతం మెప్పించింది. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో జూలై 31వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో 'రాహు బహదూర్ అందుబాటులోకి రానుంది.

## సినీనటి పావలా శ్యామల మృతి

సినీనటి పావలా శ్యామల (75) మృతి చెందారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తీవ్రమైన గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె పార్థివదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి నుంచి వనస్థలిపురంలో సామాజిక కార్య కర్త శంకర్ నిర్వహిస్తున్న'రెడీ టూ సర్వ్ ఫౌండేషన్' వృద్ధాశ్రమానికి తరలించారు. అక్కడ ఆమెకు సినీ ప్రముఖులు, అభిమా నులు నివాళులర్పించేందుకు ఏర్పాట్లు చేశారు. పావలా శ్యామల అంత్యక్రియల కు సంబంధించిన పూర్తి బాధ్యతలను మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) స్వీక రించినట్లు నటి కరాటే కళ్యాణి వెల్లడిం చారు.సినీ కళాకారిణిగా ఆమె అందించిన సేవలకు గాను 'మా' ఆధ్వర్యంలో అంత్య క్రియలను నిర్వహించాలని నిర్ణయించి నట్లు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఫిల్మ్‌నగర్ మహాప్రస్థానంలో అంతయక్రియలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమకు చెంది న పలువురు ప్రముఖులు హాజరై ఆమెకు తుది వీడ్కోలు పలికే అవకాశం ఉంది.

దశాబ్దాలుగా తెలుగు సినిమాల్లో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల ప్రత్యేక గుర్తింపు సంపా దించారు. ఇటీవల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో ఆమె వార్తల్లో నిలి చినా, చివరి వరకు ధైర్యంగా జీవించారు. ఆమె మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటని పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## మంచి ప్రేమకథ..
## 'చెన్నై లవ్‌స్టోరీ'



నాకు ప్రేమకథలంటే ఎంతో ఇష్టం.. ఇప్పుడు మళ్లీ లవ్ స్టోరీ ట్రెండ్ మళ్లీ మొదలయింది.. 'చెన్నై లవ్ స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు.. అందుకు చాలా అందంగా ఉంది.. అని హీరో నాగ చైతన్య అన్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీప్రియ జంటగా నటించిన చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'. రవి నంబూరి దర్శకత్వంలో మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మాతలు ఎస్‌కేఎన్, సాయి రాజేష్ నిర్మించిన ఈ సినిమా జూలై 24న రిలీజ్ అయ్యి హిట్ టాక్‌తో మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. దీంతో మేకర్స్ మంగళవారం హైదరాబాద్‌లో చెన్నై లవ్ స్టోరీ సక్సెస్ మీట్ ని నిర్వహించారు. ఈ ఈవెంట్ కి అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇప్పటి వరకు ప్రేమ, పెళ్లి చుట్టూ తిరిగే కథలు ఎక్కువగా చూసాం. కానీ ఈ సినిమాలో బ్రేకప్ తర్వాత భావోద్వేగాలను కొత్త కోణంలో చూపించారు. నేటి యువతకు బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. సాయి రాజేశ్ ఈ కథను ఎంతో హృద్యంగా రాశారు. ఇలాంటి కొత్త తరహా ప్రేమకథలు మరిన్ని రావాలి. ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్న హీరో కిరణ్ అబ్బవరం ప్రయాణం స్ఫూర్తిదాయకం. సినిమాపై అతని అంకితభావమే ఈ విజయానికి కారణం. శ్రీ గౌరీ ప్రియకు కెరీర్‌లో బెస్ట్ సినిమా ఇది. ఏ సినిమా విజయాన్ని అయినా బాక్సాఫీస్ కలెక్షన్లతో కొలవకూడదు. ప్రేక్షకుల ప్రేమ, ఆదరణ దక్కడం కంటే పెద్ద విజయం మరొకటి ఉండదని నాగ చైతన్య అన్నారు.

### పీఆర్‌తో హిట్ చేయగలమా..

విలేకరులు అడిగిన ప్రశ్నలకు కిరణ్ అబ్బవరం సమాధానాలు ఇస్తూ డబ్బుతోనే సినిమాను హిట్ చేయలేమన్నారు. చెన్నై లవ్ స్టోరీ హిట్ అవ్వడానికి కిరణ్ పీఆర్ టీమ్ కారణమని ట్రోల్స్ వచ్చాయి. కిరణ్ తన రెమ్యూనరేషన్ లో కొంత.. పీఆర్ టీమ్ కి ఇచ్చి టికెట్స్ కొనివ్వడమే కాకుండా.. పాజిటివ్ టాక్ స్ప్రెడ్ చేయించాడని, అందుకే థియేటర్లు కళకళలాడుతున్నాయని మీమ్స్ వచ్చాయి. ఇక ఇదే విషయం గురించి ఒక రిపోర్టర్ సక్సెస్ మీట్‌లో అడిగాడు.

దీనికి కిరణ్ బదులిస్తూ పీఆర్ టీమ్‌తోనే హిట్లు కొట్టేటట్లయితే అందరూ అదే చేస్తారు కదా... పీఆర్‌తో ఎవరు ఎంత రుద్దినా సినిమా బాగాలేకపోతే ప్రేక్షకులు థియేటర్‌కు రారు. నాకు తెలిసింది ఒకటే.. కష్టపడాలి, నిజాయితీగా ఉండాలి, అదే సక్సెస్ ఇస్తుంది. దయచేసి ఆడియన్స్‌ని, వాళ్ల రివ్యూని రెస్పెక్ట్ చేయండి. పీఆర్ తోనే హిట్ వస్తుందంటే అందరి సినిమాలు రూ. 200 కోట్లు, రూ.300 కోట్లు రావాలి కదా. కాబట్టి అసత్య ప్రచారం చేయవద్దని కోరాడు.